



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 26 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 95

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi










# విజయసాయి రాజకీయ సన్యాసం వెనుక ? : షర్మిల విసుర్లు

విజయవాడ: జగన్ బీజేపీకి దత్త పుత్రుడని షర్మిల ఆరోపించారు. తనను తాను కాపాడుకోవడానికే సాయిరెడ్డిని కి పంపించాడని ఆరోపించారు. ఇన్నాళ్లు సాయి రెడ్డిని పక్కన పెట్టుకొని బీజేపీకి అనుకూలంగా ఉన్నాడన్నారు. జగన్ విశ్వసనీయత కోల్పోయాడు కాబట్టే సాయి రెడ్డి వెళ్ళిపోయాడన్నారు. తాను రాజకీయాలకు దూరం అవుతున్నట్లు ప్రకటించడంపై వైఎస్ షర్మిల స్పందించారు. ఈ రోజు ఆమె మాట్లాడుతూ.. జగన్ ఏ పని ఆదేశిస్తే ఆ పని చేయడం, ఎవరిని తిట్టమంటే వాళ్ళను తిట్టడం సాయి రెడ్డి పని అని ఆరోపించారు. రాజకీయంగా కాదు వ్యక్తిగతంగా కూడా తన బిడ్డల విషయంలో అబద్దాలు చెప్పిన వ్యక్తి సాయిరెడ్డి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ చెబితేనే సాయిరెడ్డి అబద్దాలు చెప్పాడన్నారు. వైసీపీ కార్యకర్తలు, వైఎస్ అభిమానులు ఆలోచన చేయాలన్నారు. జగన్ ను విజయసాయి రెడ్డి ఎందుకు వదిలేశారు? ఒక్కొక్కరుగా ఎందుకు వెళ్తున్నారు? ప్రాణం పెట్టిన వాళ్ళు ఎందుకు జగన్ ను వీడుతున్నారు? అన్న విషయాలను వైసీపీ శ్రేణులు ఆలోచించాలన్నారు.నాయకుడుగా ప్రజలను, నమ్ముకున్న వాళ్ళను జగన్ మోసం చేశారని ఆరోపించారు. నా అనుకున్న వాళ్ళను కాపాడుకోలేక పోతున్నాడన్నారు. జగన్ బీజేపీకి దత్త పుత్రుడని ఆరోపించారు. ఇన్నాళ్లు సాయి రెడ్డిని పక్కన పెట్టుకొని బీజేపీకి అనుకూలంగా ఉన్నాడన్నారు. జగన్ విశ్వసనీయత కోల్పోయాడు కాబట్టే సాయి రెడ్డి వెళ్ళిపోయాడన్నారు. సాయిరెడ్డి ఇప్పటికైనా నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు షర్మిల. వివేకా హత్య విషయంలో నిజం చెప్పినందుకు సంతోషమన్నారు. మిగతా విషయాలు కూడా బయట పెట్టాలన్నారు.

# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం

● రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు ● గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నాము ● ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది ● అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్‌తో చర్చించాం ● పెట్టుబడులకు నెట్వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడింది ● వ్యవస్థలను విధ్వంసం చేసినవాళ్లు మాపై విమర్శలా? ● దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి, జనవరి 25 : విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నాం. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించాం. దావోస్ పర్యటన విజయవంతమైంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయి. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు.

**భారత్ నుంచి దావోస్ వెళ్లాలనే నిర్ణయం నాదే**

దావోస్ నాకు కొత్త కాదు. ఈ దేశంలో మొదటిసారి దావోస్ కి వెళ్లాలని నిర్ణయించిందింది నేనే. 1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. 1997 నుంచి దావోస్ క్రమం తప్పకుండా వెళ్లాను. 1991లో ఆర్థిక సంస్కరణలు రాగా 1995లో ఇంటర్నెట్ విప్లవం వచ్చింది. మొదట్లో దావోస్ కి వెళ్లేప్పుడు మాకు చాలా ఇబ్బందులు వచ్చేవి. హైదరాబాద్ అని చెప్తే...ఏ హైదరాబాద్..పాకిస్తాన్ లోదా అని అడిగేవారు. పెట్టుబడులు పెట్టమని అడిగితే ...హైదరాబాద్ కి ఎలా రావాలని అడిగేవారు. అప్పట్లో అలా ఉండేది పరిస్థితి. దావోస్ వచ్చేందుకు మన దేశ రాజకీయ నాయకులు పెద్దగా ఇష్టపడేవారు కాదు. దావోస్ అంటే డబ్బున్నవాణ్ణే సమావేశమవుతారు...మనం వెళితే రిచ్ గా భావించి ఓట్లు పడవని భయపడేవారు. నా తర్వాత కర్ణాటక నుంచి ఎస్ ఎం కృష్ణ వచ్చారు. నాకూ ఆయనకు పోటీ ఉండేది. ఆయన బెంగుళూరు గురించి నేను హైదరాబాద్ గురించి ఎక్కువగా ప్రమోట్ చేసేవాళ్లం. హైదరాబాద్ లో ఏముందని ప్రశ్నించిన ఎస్ ఎం కృష్ణ ఆ తర్వాత.... ఏపీ సీఎం తో కలిసి పనిచేస్తానని స్వయంగా చెప్పారు. ఒకప్పుడు హైదరాబాద్ ప్రమోట్ చేశావు...ఇప్పుడు ఏపీకి ప్రమోట్ చేస్తున్నావు కదా అని మొన్నటి దావోస్ పర్యటనలో బిల్ గేట్స్ నన్ను అడిగారు.

**నాడు ఐటీ నేడు ఏఐ**

నేను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నాను. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నాను. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో నేను పాల్గొన్నాను. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు , 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారు. మంత్రులు లోకేష్, భరత్ ...33 మీటింగ్స్ లో పాల్గొన్నారు. 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి లోకేష్ హాజరయ్యారు. ఒక యూన్ హ్యాబిటేడ్ యునైటెడ్ నేషన్స్ అండర్ సెక్రటరీ మీటింగ్ జరిగింది. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించాము. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశాను. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించాము. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించాము. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టాం.

**పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ**

రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈ సారి దావోస్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హోల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము. రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రం గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ . ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశాము.

**ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్**

భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుధీర్ఘ కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే . సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ...2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి. ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు...ఉద్యోగం ఇచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్ కి వెళ్లినప్పుడు 12 దేశాల నుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు. 2047నాటికి వెల్త్ లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్ గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్ స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగువారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని చెప్పాను. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు.

**విధ్వంసం నుంచి వికాశం వరకూ**

ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానిఫ్యాక్చరింగ్ లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్ లో గూగుల్ హెడ్ తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.. రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15% వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళ్తున్నాము. 2025-26లో జీఎస్ డీపీ 15 శాతం వృద్ధి చెందితే రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నాము.

**వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?**

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు మమ్మల్ని విమర్శిస్తున్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని నేను ప్రశ్నిస్తున్నాను. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. ప్రజలకు నష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉంది. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారు. వీళ్ల అరాచకం చూశాక మన ఏపీకి ఎవరు వస్తారు చెప్పండి. నాయకుడిపై నమ్మకం లేకనే నేతలు వారి దారి వారు చూసుకుంటున్నారు.

**దావోస్‌లో ప్రపంచ దిగ్గజ కంపెనీలతో సీఎం చంద్రబాబు బృందం జరిపిన చర్చల వివరాలు**

**మొదటి రోజు**

జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పొరా సమావేశం నిర్వహించాం. యూరప్ లో ఉన్న ఐదారొందల మంది సదస్సుకు వచ్చారు. మన తెలుగు ప్రజల విజయాలు, లక్ష్యాలు, ప్రణాళికలు వంటి అంశాలు చర్చించాం.

ఆర్సెలార్ మిట్టల్ : రాష్ట్రంలో ఆర్సెలార్ మిట్టల్ ఏర్పాటు చేస్తున్న స్టీల్ పరిశ్రమలపై ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మి మిట్టల్‌తో చర్చించాము.


అనకాపల్లి జిల్లాలో రూ 1.35 లక్షల కోట్ల తో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఈ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాబోతోంది. దీనికి ఐరన్ ఓర్ సప్లైపై చర్చించాము.

రెండు వారాల్లో భూమి కేటాయింపుల అంశాన్ని పూర్తి చేస్తాము. పర్యావరణ అనుమతులు అన్నీ పొంది...6 నెలల్లో శంకుస్థాపన చేయబోతున్నాం.

జ్యూరిచ్ ఎయిర్ పోర్టు : అమరావతి ఎయిర్ పోర్టుపై ప్రతిపాదనలు ఉన్నాయి.

# గిరిపుత్రులకు ఇక 'డోలి' కష్టాలుండవు

● మన్యం ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి భారీ నిధులు ● పీఎం జన్‌మన్ పథకం కింద రూ.275 కోట్లు మంజూరు ● అల్లూరి జిల్లా పరిధిలో రోడ్లకు రూ.246 కోట్ల కేటాయింపుతో అగ్రతాంబూలం ● 265.16 కి.మీ పొడవున 71 రహదారుల నిర్మాణం ● డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో ఎట్టకేలకు మోక్షం ● కూటమి సర్కారుకు నీరాజనం పలుకుతున్న గిరిజనం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అంతరిక్షంలోకి రాకెట్లు పంపుతున్నాం.. కానీ ఓ ఆడ కూతురు ప్రసవానికి కనీసం అంబులెన్స్ పంపలేక పోతున్నాం.. పెద్ద పెద్ద విమానాలు నడుపుతున్నాం.. పెద్ద పెద్ద జబ్బులకు మందులు కనిపెడుతున్నాం కానీ గిరి శిఖర గ్రామాల ప్రజలకు కనీస సౌకర్యాలను ఇన్నాళ్ళూ కొనసాగిన ప్రభుత్వాలు కల్పించలేకపోయాయి.. కూటమి సర్కారు పరిపాలనలో ఇక అలాంటి పరిస్థితి ఉండరాదు. సరైన రహదారి మార్గాల్లేక ప్రసవ మరణాలు జరుగుతున్నాయనే అపప్రద రాకూడదంటూ... ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇటీవల మన్యం ప్రాంతాల పర్యటనలో అన్నారు. ఆయన చేపట్టిన గిరి గ్రామాల రహదారి నిర్మాణాలపై భారీ సంకల్పం ఎట్టకేలకు నెరవేరే సమయం వచ్చేసింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పీవీటీజీ గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున నిధులు కేటాయించాయి. ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో భాగంగా అల్లూరి జిల్లాలోని 265.16 కి.మీ పొడవున 71 రహదారుల నిర్మాణం కోసం రూ.246.16 కోట్లు మంజూరు చేస్తూ రెండజుల కిందట (గురువారం) ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాగా రూ.146 కోట్లు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటాగా రూ.100 కోట్లు ఖర్చుచేయనున్నాయి.

**రూ. 275 కోట్లు మంజూరు** : రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.275 కోట్లను మంజూరు చేస్తే అందులో అల్లూరి జిల్లాలోని పీవీటీజీ గ్రామాల రహదారి కోసమే రూ.246 కోట్లు కేటాయించడం విశేషం.

**పెద్ద ఎత్తున నిధులు** : అరకు, అనంతగిరి, కొయ్యూరు, డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, గూడెంకొత్తవీధి, చింతపల్లి, పెదబయలు మండలాల పరిధిలోని మారుమూల రహదారులను ఈ నిధులతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రోడ్ల పనులన్నీ కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే మొదలు కావాల్సి ఉంది. ఈ రహదారుల నిర్మాణం పూర్తయిన తర్వాత అయిదేళ్ల పాటు నిర్వహించేందుకు మరో రూ.16.77 కోట్లు వెచ్చించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాన్ని డోలీరహితంగా మార్చుతామని ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకే పెద్దఎత్తున రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటుంది. ఇటీవలే పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.33 కోట్లతో ఆరు రోడ్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. ఆయా పనులన్నింటికీ ఇటీవలే టెండర్లు పిలిచి కార్యరూపంలోకి తీసుకొస్తున్నారు.

**పవన్ కళ్యాణ్ పర్యటన ఫలితం :**

గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు స్వస్తి పలికేందుకే రహదారుల నిర్మాణం చేపట్టామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల అల్లూరి జిల్లాలో పర్యటించిన పవన్ కళ్యాణ్ పలు రోడ్ల నిర్మాణానికి, పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజనులకు కష్టాల్లో తోడుగా ఉన్నామని చెప్పటానికే మన్యం జిల్లాలో పర్యటిస్తున్నానని పవన్ చెప్పారు. మెత్తం 100 కి.మీ మేర 120 రోడ్లకు పవన్ శంకుస్థాపన చేశారు. డోలీ మోతలు లేని రాష్ట్రం దిశగా ముందుకెళ్తున్నామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇదిలాఉంటే, ఇన్నాళ్ళూ తమ ప్రయాణ కష్టాలను పట్టించుకోకుండా ఎన్నో ప్రభుత్వాలు వచ్చిపోయాయని.. కూటమి సర్కారు పాలన మాత్రం తమను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు అహరహం పనిచేస్తుందని గిరిజనులు మెచ్చుకుంటున్నారు. డోలి ప్రయాణ కష్టాలను కళ్ళారా చూసేందుకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ పాలిట దేవుడిగా మన్యం జనం కీర్తించడం విశేషం.

# కక్షిదారులకు తక్కువ ఖర్చుతో సత్వరమే న్యాయం చేయాలి

## రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ రవినాథ్ తిల్హరి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : న్యాయవాదులు మధ్యవర్తిత్వ పద్ధతులపై మెలకువలు పెంపొందించుకోవడం ద్వారా కక్షిదారులకు తక్కువ ఖర్చుతో సత్వర న్యాయాన్ని అందించవచ్చని ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ రవినాథ్ తిల్హరి తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలోని జింకానా ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహన కోసం న్యాయవాదులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ జస్టిస్ రవినాథ్ తిల్హరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ జస్టిస్ రవినాథ్ తిల్హరి మాట్లాడుతూ పెరిగిపోతున్న కేసుల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఒక మంచి అవకాశం అని తెలిపారు. మధ్యవర్తిత్వంలో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయని ఆయిన వివరించారు. అంతే కాకుండా వ్యాపార సంబంధమైన మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించు కుంటే ఇరుపక్షాలకు ఉపయోగకరంగా వుంటుందని సూచించారు.మధ్యవర్తిత్వం మరింతగా అందుబాటులోకి తేవడానికి న్యాయవాదులు ఎక్కువ దృష్టి పెట్టాలని ఆయన కోరారు. మధ్యవర్తిత్వ ప్రక్రియలో వారిది ముఖ్య భూమిక అన్నారు. మధ్యవర్తిత్వం ప్రజల ముంగిటకు తీసుకు వెళితే న్యాయవాదులకు మరిన్ని అవకాశాలు వస్తాయని, కావున మధ్యవర్తిత్వంపై ఉన్న అపోహలు విడనాడాలని సూచించారు. తదనంతరం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ సేవల కమిటీ చైర్మన్ జస్టిస్ రావు రఘునందన్ రావు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం కోసం ఇటీవల చట్టాలలో అనేక సవరణలు చేశారని, మధ్యవర్తిత్వం చట్టాన్ని తీసుకు వచ్చారవి తెలిపారు. అంతే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండటం కోసం ఆన్లైన్ ద్వారా కూడా మధ్యవర్తిత్వం నిర్వహించే వెసులుబాటు వుందని, దీనిద్వారా సత్వర న్యాయం అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో, జిల్లా కోర్టులలో పెండింగ్ కేసులు సంఖ్య తగ్గుముఖం పట్టాలంటే న్యాయవాదులు మధ్యవర్తులుగా ఉంటూ కేసులను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యిమంది న్యాయవాదులు మాత్రమే మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారనికి శిక్షణ పోందారని, ఈ సంఖ్య కనీసం 40 వేలకు చేరితేనే పెండింగ్ కేసుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నలుగురు న్యాయవాదులలో ఒకరు మధ్యవర్తులుగా శిక్షణ పోందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి యం బబితా మాట్లాడుతూ మధ్యవర్తిత్వంపై ఇటీవల వస్తున్న మార్పులపైన , కొత్తగా చేసిన చట్టాలపైన అవగాహన కలిగించడం కోసం ఈ రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. ఇప్పటివరకు అన్ని బార్ అసోసియేషన్లలోను, మండలస్థాయి, జిల్లా స్థాయి, హైకోర్టు స్థాయిలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ , ఆత్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ - ఇన్-చీఫ్ గారైన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సూచనల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై వీ ఎస్ బీ జీ. పార్థ సారథి , ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ సేవల కమిటి కార్యదర్శి జి. మాలతి, ఆధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఉపకార్యదర్శి డాక్టర్ హెచ్ అమరరంగేశ్వర రావు , గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీ లీలావతి, సీనియర్ ట్రైనర్స్ రత్నతార, అరుణాచలం , ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిదంబరం, రాష్ట్రంలోని అన్నిన్యాయ స్థానాల నుండి వచ్చిన న్యాయివాదులు, గుంటూరు నుండి న్యాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాలయ్యకు పద్మభూషణ్



● ఏడుగురికి విభూషణ్ ● 19 మందికి పద్మ భూషణ్ ● 113 మందికి పద్మ శ్రీ

న్యూఢిల్లీః గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. ఏడుగురిని పద్మ విభూషణ్, 19 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఏపీ నుంచి కళల విభాగంలో సినీనటుడు బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారం వరించింది.

**పద్మ విభూషణ్ వీరికే**

దువ్వూరి నాగేశ్వర్ రెడ్డి (వైద్యం) - తెలంగాణ
జస్టిస్ జగదీశ్ ఖేహర్ (రిటైర్డ్) (ప్రజా వ్యవహారాలు) - చండీగఢ్
కుముదిని రజినీకాంత్ లాఖియా (కళలు) - గుజరాత్
లక్ష్మీనారాయణ సుబ్రమణియం (కళలు) - కర్ణాటక
ఎం.టి.వి.వాసుదేవన్ నాయర్ (మరణానంతరం) (సాహిత్యం, విద్య) - కేరళ
ఒసాము సుజుకీ (మరణానంతరం) (వాణిజ్యం, పరిశ్రమలు) - జపాన్
శారదా సిన్హా (కళలు) - బిహార్


**పద్మభూషణ్ వీరికే..**

నందమూరి బాలకృష్ణ (కళలు) - ఆంధ్రప్రదేశ్
ఎ.సూర్యప్రకాశ్ (సాహిత్యం, విద్య, జర్నలిజం) - కర్ణాటక
అనంత్ నాగ్ (కళలు) - కర్ణాటక
బిబేక్ దెబ్రాయ్ (మరణానంతరం) (సాహిత్యం, విద్య) - ఎన్సీటీ ఢిల్లీ
జతిన్ గోస్వామి (కళలు) - అస్సాం
జోస్ చాకో పెరియప్పురం (వైద్యం) - కేరళ
కైలాశ్ నాథ్ దీక్షిత్ (ఇతర- ఆర్కియాలజీ) - ఎన్సీటీ ఢిల్లీ
మనోహర్ జోషీ (మరణానంతరం) (ప్రజావ్యవహారాలు) - మహారాష్ట్ర
నల్లి కుప్పుస్వామి చెట్టి (వాణిజ్యం, పరిశ్రమలు) - తమిళనాడు
పీఆర్ శ్రీజేశ్ (క్రీడలు) - కేరళ
పంకజ్ పటేల్ (వాణిజ్యం, పరిశ్రమలు) - గుజరాత్
పంకజ్ ఉదాస్ (మరణానంతరం) (కళలు) - మహారాష్ట్ర
రామ్బహదుర్ రాయ్ (సాహిత్యం, విద్య, జర్నలిజం) - ఉత్తర్రప్రదేశ్
సాధ్వీ రీతంభర (సామాజిక సేవ) - ఉత్తర్రప్రదేశ్
ఎస్.అజిత్ కుమార్ (కళలు) - తమిళనాడు
శేఖర్ కపూర్ (కళలు) - మహారాష్ట్ర
శోభన చంద్రకుమార్ (కళలు) - తమిళనాడు
సుశీల్ కుమార్ మోదీ (మరణానంతరం) (ప్రజావ్యవహారాలు) - బిహార్
వినోద్ ధామ్ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్) - అమెరికా

**పద్మశ్రీ అవార్డులు**

జోనస్ మాశెట్టి (వేదాంత గురు) - బ్రెజిల్
హర్విందర్సింగ్ (పారాలింపియన్ గోల్డ్మెడల్ విన్నర్) - హరియాణా
భీమ్ సింగ్ భవేష్ (సోషల్వర్క్) - బిహార్
పి.దక్షిణా మూర్తి (డోలు విద్వాంసుడు)- పుదుచ్చేరి
ఎల్.హంగ్థింగ్ (వ్యవసాయం-పండ్లు)- నాగాలాండ్
బేరు సింగ్ చౌహాన్ (జానపద గాయకుడు) - మధ్యప్రదేశ్
షేఖా ఎ.జె. అల్ సబాహ్ (యోగా)- కువైట్
నరేన్ గురుంగ్ (జానపద గాయకుడు) - నేపాల్
హరిమన్ శర్మ (యాపిల్ సాగుదారు) - హిమాచల్ ప్రదేశ్
జుమ్దే యోమ్గామ్ గామ్లిన్ (సామాజిక కార్యకర్త)- అరుణాచల్ ప్రదేశ్
విలాస్ దాంగ్రే (హోమియోపతి వైద్యుడు) - మహారాష్ట్ర
వెంకప్ప అంబాజీ సుగటేకర్ (జానపద గాయకుడు) - కర్ణాటక
నిర్మలా దేవి (చేతి వృత్తులు) - బిహార్
జోయ్నచరణ్ బతారీ (థింసా కళాకారుడు)- అస్సాం
సురేశ్ సోనీ (సోషల్వర్క్- పేదల వైద్యుడు)- గుజరాత్
రాధా బహిన్ భట్ (సామాజిక కార్యకర్త)- ఉత్తరాఖండ్
పాండి రామ్ మాండవి (కళాకారుడు) - ఛత్తీస్గఢ్
లిబియా లోబో సర్దేశాయ్ (స్వాతంత్ర్య సమరయోధురాలు) - గోవా
గోకుల్ చంద్ర దాస్ (కళలు)- పశ్చిమ బెంగాల్
సాల్లీ హోల్కర్ (చేనేత)- మధ్యప్రదేశ్
మారుతీ భుజరంగ్రావు చిటమ్పల్లి (సాంస్కృతికం, విద్య)- మహారాష్ట్ర
బతూల్ బేగమ్ (జానపద కళాకారిణి) - రాజస్థాన్
వేలు ఆసన్ (డప్పు వాద్యకారుడు) - తమిళనాడు
భీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర (తోలుబొమ్మలాట) - కర్ణాటక
పర్మార్ లావ్జీభాయ్ నాగ్జీభాయ్ (చేనేత)- గుజరాత్
విజయలక్ష్మి దేశ్మానే (వైద్యం)- కర్ణాటక
చైత్రం దేవ్చంద్ పవార్ (పర్యావరణ పరిరక్షణ)- మహారాష్ట్ర
జగదీశ్ జోషిలా (సాహిత్యం)- మధ్యప్రదేశ్
నీర్జా భట్లా (గైనకాలజీ) - ఢిల్లీ
హ్యూ, కొల్లీన్ గాంట్జర్ (సాహిత్యం, విద్య -ట్రావెల్) ఉత్తరాఖండ్

# ఇళ్ల స్థలాల పంపిణీకి త్వరలో విధివిధానాలు



విజయవాడ: అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రూ.వేల కోట్లు దారి మళ్లించారని విమర్శించారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 1.14 లక్షల ఇళ్లు నిర్మించామన్నారు. తణుకు మండలం తేతలిలో ఫిబ్రవరి 1న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు.గృహ నిర్మాణానికి ఆర్నెల్లలో రూ.502 కోట్లు ఖర్చు చేశాం. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.. రూ.502 కోట్లు ఖర్చు పెట్టాం. పీఎంఏవై కింద మార్చిలోపు 7లక్షల ఇళ్లు నిర్మించాలనేది లక్ష్యం. పీఎంఏవై రెండో విడతలో 6 లక్షల ఇళ్లు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రామీణ పేదలకు 3 సెంట్లు, పట్టణ పేదలకు 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తాం. ఇళ్ల స్థలాల పంపిణీకి త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తాం. విజయసాయికి చేసిన తప్పులు తెలుసు కాబట్టే రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో మా పార్టీకి సంబంధం లేదు. రాబోయే రోజుల్లో వైకాపా ఖాళీ అవుతుంది అని పార్థసారథి అన్నారు.

# పిల్లలపై రాజకీయాలు చేయొద్దు

అమరావతి : ప్రభుత్వ ప్రత్యేక బాలికల సదన్ ఘటనను ప్రతిపక్షాలు రాజకీయం చేయడం దురదృష్టకరమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చిన్న పిల్లలపై రాజకీయాలు చేయొద్దని అన్నారు. ప్రతిపక్షాలు తమపై బురద జల్లుతున్నాయని విమర్శించారు. విశాఖలోని జువైనల్ హోమ్ను మంత్రి అనిత సందర్శించారు. పలు కేసుల్లో చిక్కుకుని కుటుంబాలకు దూరంగా ఉంటున్న బాలికలపై లేనిపోని దుష్ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేయడం మానుకోవాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. వసతి గృహం సిబ్బంది తమను వేధిస్తున్నారని బాలికలు చేసిన ఆరోపణల నేపథ్యంలో వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. బాలికలతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని అనిత వెల్లడించారు. బాలికలు వసతి గృహం గోడదూకి బయటకు వచ్చిన నేపథ్యంలో పటిష్ట రక్షణ ఏర్పాట్లు చేశామని చెప్పారు. బాలికలు చేసిన ఆరోపణలపై ఇప్పటికే ఆమె నివేదిక కోరారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే: జువైనల్ హోమ్లో మొత్తం 56 మంది బాలికలు ఉన్నారని మంత్రి అనిత తెలిపారు.





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 26 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 95

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.ద్వాదశి రా.7.17, జ్యేష్ఠ ఉ.7.11, వర్జ్యం మ.3.34 నుంచి 5.14 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.07 నుంచి 5.51 వరకు

## భారత్, ఇండోనేసియా మధ్య

# కీలక ఒప్పందాలు

● ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ప్రధాని మోడీ భేటీ ● రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం ఒప్పందాలు ● ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేలా నిర్ణయాలు ● ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు ప్రాధాన్యమిస్తామన్న మోడీ ● నేడు రిపబ్లిక్ వాడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రబోవో సుబియాంతో



6లో

ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ , ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధాని మోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది.

## మూడేళ్లలో యుమునా నది శుభ్రం

● 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ ● మెట్రోలో విద్యార్థులకు ఉచిత ప్రయాణం ● అనధికార కాలనీలలోని ప్రజలకు పూర్తి యాజమాన్య హక్కులు ● బీజేపీ మేనిఫెస్టో 'సంకల్ప పత్ర' పార్ట్-3 విడుదల ● ఇచ్చిన హామీలను ఆప్ నెరవేర్చలేదని షా విమర్శలు



6లో

## ప్రజాస్వామ్యంపై విశ్వాసానికి ఓటే

# నిదర్శనం

● ఓటు హక్కును వినియోగంలో సంకుచిత మనస్తత్వం తగదు ● వివక్ష, ప్రలోభాలకు అతీతంగా వ్యవహరించాలి ● బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుల అందజేత ● జాతీయ ఓటర్ల దినోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంపై విశ్వాసం కలిగి ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేప్పుడు సంకుచిత మనస్తత్వం, వివక్ష, ప్రలోభాలకు అతీతంగా ఎదగాలనే దృఢ సంకల్పాన్ని కలిగి ఉండాలని తెలిపారు.



6లో

## బాలయ్యకు

# పద్మభూషణ్



2లో

● ఏడుగురికి విభూషణ్
● 19 మందికి పద్మ భూషణ్
● 113 మందికి పద్మ శ్రీ
● పారాలింపియన్ గోల్డ్ మెడల్ విన్నర్ హర్విందర్‌ను వరించిన పద్మ
● నేపాల్ జానపద గాయకుడు బేరు సింగ్ చౌహాన్‌కు పద్మశ్రీ

## ప్రపంచ దేశాలకు ఆర్థిక సాయం నిలిపివేత

● అమెరికా కొత్త సర్కారు తాజా నిర్ణయం ● పలు వైద్య కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయే చాన్స్ ● ఈ జాబితాలో ఇజ్రాయెల్, ఈజిప్ట్ దేశాలను మినహాయింపు ● అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో ప్రకటన



6లో

# నేడు నాలుగు పథకాలు ప్రారంభం

## నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహజ్యోతి లక్ష్మి (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది.

వివరాలు-9లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ

● ఆరు గ్యారెంటీలలో నాలుగు పథకాలు ● కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా అమలుకు శ్రీకారం ● ఇందిరమ్మ ఇళ్ల కోసం 80.54 లక్షల దరఖాస్తులు ● ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరగదు ● సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ● ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లు, రైతు భరోసా ఇస్తాం ● ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ● మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా, కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26న నాలుగు కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టనుంది. తెలంగాణ రైతాంగం, ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను రేపు అధికారికంగా ప్రారంభించనున్నారు.



9లో

## ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ ధర్మమైనది

# బీసీలుగా మద్దతిస్తున్నాం

● ఓయూ జెఏసి నేత దరువు అంజన్న ● మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం
● మేకల నరసింహ



6లో


## అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు



● నాలుగు పథకాలపై సమీక్ష ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

వివరాలు-9లో

## అంతా ఇంతే!



మహా కుంభమేళా శకటమట...




వ్యక్తులు, పౌర సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి నమోదు చేసుకోవడానికి విద్య అనే పదునైన సాధనం దోహదపడుతున్నది. విద్య మనందరి ప్రాథమిక హక్కు. "విద్య లేని వాడు వింత పశువు" అన్నారు పెద్దలు. నేడు అత్యాధునిక శాస్త్రసాంకేతికత అద్భుతాలను సృష్టిస్తూ భూగోళాన్ని కుగ్రామంగా మార్చి వేసింది. ప్రపంచ 820 కోట్ల మానవాళి క్షణాల్లో స్మార్ట్ఫోన్ లేదా అంతర్జాల వేదికల్లో కలుసుకోగలుగుతున్నారు. "కృత్రిమ మేధ లేదా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)"తో పాటు "ఆటోమేషన్" వలయంలో చిక్కి నేటి ఆధునిక మానవుడు తనను తాను మైమరిచి పోతున్నాడు. ఆధునిక విద్య కొరవడిన వ్యక్తి మూగ, చెవిటి వాడిగా మిగిలిపోయే దుస్థితులు వచ్చాయి. ప్రజా సంక్షేమ వారధి విద్య మాత్రమే అని తేలిపోయింది. డబ్బుతో సాధించలేనివి విద్యతో సుసాధ్యం అవుతున్నాయి. విద్యావంతుల జనాభా కలిగిన దేశం అభివృద్ధి పథంలో వడి వడిగా పయనిస్తున్నది. నాణ్యమైన విద్య కల్పించాల్సిన బాధ్యత ప్రధానంగా ప్రభుత్వాల పైన, తర్వాత ప్రైవేట్ సంస్థల పైన ఆధారపడుతున్నది.

విద్య ద్వారా విషయపరిజ్ఞానం, వివేకం, నైపుణ్యాలు, జీవన విలువలు, సాధారణ జ్ఞానం అందుతాయి. ప్రజా సమస్యలకు చక్కటి పరిష్కారాలు, సరళ జీవన విధాన రీతులకు విద్య దోహదపడుతుంది. పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం, అసమానతల తొలగింపు, సామాజిక సమ్మిళిత అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక ప్రగతి పరుగులు, కుటుంబ సంక్షేమం లాంటిప్రధాన ప్రయోజనాలు విద్య వల్ల ఒనగూడ

## ఏఐ వలయంలో ఆధునిక తరం !

తాయి. విద్య ప్రాముఖ్యతను సాధారణ ప్రజలకు వివరించడానికి, సమాజ చైతన్యానికి ప్రతి ఏట 24 జనవరి రోజున ఐరాస నేతృత్వంలో 2019 నుంచి ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ విద్యా దినోత్సవం" జరుపుకుంటున్నాయి. అంతర్జా త విద్యా దినోత్సవం–2025 ఇతివృత్తంగా "ఏఐ – విద్య : ఆటోమేషన్ ప్రపంచంలో మానవ గుర్తింపును సంరక్షించడం" అనే అంశాన్ని తీసుకున్నారు. అత్యాధునిక ఏఐతో పాటు ఆటోమేషన్ రంగం కలిసి మానవుడి జీవన సరళిని సమూలంగా మార్చు వేసే స్థాయి వచ్చింది. మనిషి కనుగొన్న ఏఐ–ఆటోమేషన్ పరిజ్ఞానాలు మానవ గుర్తింపు లేదా హ్యూమన్ ఐడెంటిటీని ప్రశ్నార్థకం చేస్తున్నట్లు తోస్తున్నది. మానవ హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారాలతో ఐరాస సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన సుసాధ్యం అవుతున్నది. ఇలాఅత్యాధునిక విద్యతో మానవ ప్రగతి వాయు వేగంతో పరుగులు పెడుతున్నది.

విద్య ప్రాధాన్యాలను అవగాహన పరచడం, యువత/బాలలకు నాణ్యమైన విద్యను అందించడం, సృజనకు పదును పెట్టడం, వినూత్న అవిష్కరణలకు పట్టం కట్టడం, సమాజ స్థితిగతులు/సవాళ్లను అధ్యయనం చేయడం, జీవనశైలిని మార్చడం, సామాజిక సంబంధాలను ప్రభావితం చేయడం, మన వ్యక్తిగత వివరాలను బహిర్గతం చేయడం, మనిషి ఆలోచనలను కట్టడి చేయడం, జ్ఞాపకశక్తిని పలుచ బరచడం, సంక్లిష్ట సమస్యలకు సత్వర పరిష్కారాలు చూపడం, ఆలోచనా సామర్థ్యాలను తగ్గించడం లాంటి చర్చలను అంతర్జాతీయ విద్యా దినోత్సవ వేదికగా నిర్వహించాలి. మానవుడు అందించిన ఏఐ, కల్పన (ఆల్గారిథమ్స్) గణిత సాంకేతిక సూచనలతో పని చేస్తున్న టెక్నాలజీ, మానవ ఆలోచనలు, భావోద్వేగాలు, సృజన, వినూత్న ఆవిష్కరణలు, అవగాహనలను ఏ నాడు అధిగమించలేదని, మానవ గుర్తింపును లేదా మానవ చాతుర్యాలను మసకబార్చడం అసాధ్యమని తెలుసుకోవాలి. శాస్త్ర సాంకేతిక సృష్టి మనిషి ఇచ్చే ఆదేశాల మీద మాత్రమే ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి.

విద్యా వృక్షపు వేర్లు చేదుగా ఉన్నప్పటికీ అది అందించే పండ్లు మాత్రం తియ్యగా ఉంటాయి. ప్రపంచ సానుకూల మార్పులకు సరైన విద్య అనే పదునైన ఉపకరణం మాత్రమే. విద్యలో పెట్టుబడికి అత్యధిక వడ్డీ చెల్లించబడుతుంది. అజ్ఞాన చీకట్లను చిదిమే ప్రకాశవంతమైన దివ్వె విద్య మాత్రమే. ఒక వ్యక్తి విద్యావంతుడు అయితే అనేక అపూర్వ అవకాశాలు ఆయన వెంట పడతాయి. ఇలాంటి అత్యంత శక్తివంతమైన విద్యను అందరూ సొంతం చేసుకొని, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ అభివృద్ధికి కృషి చేయాలని సవినయంగా కోరుకుందాం. విద్యను అందరికీ అందుబాటులో ఉంచుదాం.

## దుంప తెగా.. ట్రంప్ స్పీడు ఇదేగా

రెండో సారి అమెరికా అధ్యక్షునిగా ప్రమాణం చేసిన డోనాల్డ్ ట్రంప్ స్పీడు ని ఏ స్పీడో మీటర్లూ కొలవలేవు.పదవీ బాధ్యతలు తీసుకున్న క్షణమే టన్నుల కొద్దీ నిర్ణయాలు చకచకా తీసుకున్నారు.కొన్ని ఎన్నికల్లో చెప్పినవీ..మరి కొన్ని అప్పటికప్పుడే చెప్పినవి.ఆయన సంతకాలతో దేశం లోపలా,బయటా షాకులే.అమెరికా ను మళ్లీ ఘనత పొందిన దేశం గా చేస్తానంటూ( మాగా) నుడివిన ఆయన వస్తూనే డజన్ల కొద్దీ ఆదేశాలపై సంతకాలు చేశారు.అందులో గత ప్రభుత్వం ఇచ్చిన 78 ఆదేశాల రద్దు తో మొదటి పద్దు మొదలెట్టారు.తర్వాత ముఖ్యమైన నిర్ణయం అమెరికా లో పుట్టిన వారికి ఆటోమేటిక్ గా వర్తించే పౌర సత్వపు హక్కు రద్దు.తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి వైదొలగడం. పర్యావరణ రక్షణ బాధ్యత పూచీ పడాల్సిన పారిస్ ఒప్పందం నుండి తప్పుకోవడం.ఆ పైన తన చిరకాల హామీ అయిన మెక్సికో వైపు దేశ సరిహద్దు ని గోడతో మూసేందుకు సుగమం చేసేలా ఎమర్జెన్సీ విధింపు. బ్రిక్స్ దేశాలతో వాణిజ్యం పై వంద శాతం సుంకం వేస్తానని హుంకరింపు.ఇలా ఒక్కొక్కటీ ఒక్కొక్క షాకు.ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక లావాదేవీలను,అమెరికాతో సంబంధాలను తీవ్రంగా ప్రభావితం చేసే నిర్ణయాలు.అమెరికా తను పాడుచేసిన పర్యావరణం పట్ల చూపాల్సిన బాధ్యత ను తప్పుకోవడం అంటే అది మొత్తం ప్రపంచ దేశాల పట్ల బాధ్యత ను విస్మరించడమే.ఈ డజన్ల కొద్దీ ఆదేశాల్లో ఎన్ని కార్యరూపం దాలుస్తాయో కానీ ఆయన ఉద్దేశ్యం,స్పీడు మాత్రం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది.అడుగు పెడుతూనే దుడుకు చూపించాడు.బండి స్టార్ట్ చేస్తూనే టాప్ గేర్ లో కి వెళ్లాడు.ఇక భయం తోనో, సంభ్రమం తోనో గట్టిగా కళ్ళు మూసుకోవడం,దెబ్బ తగలకుండా చూసుకోవడం ఒక్కటే ప్రపంచ దేశాల పని.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ**
**9440836931.**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## వెయ్యి గొంతులు, లక్ష డప్పులు..

■ సామాజిక న్యాయం కోరే సమతా వాదులు మాదిగలు.. ■ సామాజిక న్యాయం కోరే సమతా వాదులు మాదిగలు.. ■ మాదిగల సంఖ్య ఎక్కువ.. లభిస్తున్న రిజర్వేషన్ కోటా తక్కువ ■ న్యాయమై న డిమాండ్ వర్గీకరణను త్వరితగతిన చేయాలి ■ దామాషా ప్రకారం వర్గీకరించాలని మాదిగ కులస్తులు డిమాండ్వర్గీకరణ ఓ ■ దేశవ్యాప్త సమస్య గా పరిగణించాలి ■ సామాజిక న్యాయం కోరే సమతా వాదులు మాదిగలు..

**- డా, కాంతయ్య**
**8074968947**



ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 07 న హైదరాబాదులో నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు యావత్ తెలంగాణ మాదిగ, మాదిగ ఉప కులాల సోదరులు సిద్ధంగా ఉన్నారు, గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ లక్ష్యంగా ఉద్యమిస్తున్న, మంద కృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో వెయ్యి గొంతులు లక్ష డప్పులు అనే కార్యక్రమంతో, ఈ న్యాయమైన డిమాండ్ వర్గీకరణను త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ శాంతియుత వాతావరణంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నబోతున్నారు.

షెడ్యూల్డ్ కులాల కోటాను కులాల వారీగా వర్గీకరించడాన్ని ఎస్సీ వర్గీకరణగా పేర్కొంటాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉంది) లో ఎస్సీ వర్గీకరణ అంశం సంవత్సరాలుగా నలిగింది. రాష్ట్రం విడిపోయాకా సమస్య రెండు రాష్ట్రాల్లోనూ తెరపైకి వస్తూనేవుంది. షెడ్యూల్డ్ కులాల కోటాలో ఉద్యోగాలు, అవకాశాలు మాల కులస్తులకే ఎక్కువగా లభిస్తున్నాయని, సమన్యాయం కోసం షెడ్యూల్డ్ కులాల కోటాను దామాషా ప్రకారం వర్గీకరించాలని మాదిగ కులస్తులు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశం సామాజికంగానే కాక న్యాయపరంగానూ, రాజకీయంగానూ కూడా నలిగిన అంశం.

భారత రాజ్యాంగం దళితులను, ఆదివాసీలను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించి సమాన అవకాశాలు అందించే లక్ష్యంతో రిజర్వేషన్లను ఏర్పరిచింది. మాల,మాదిగ సహా దాదాపుగా 61 మంది కులాలు, ఉపకులాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డ్ కులాలుగా గుర్తించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాల్లో (అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) షెడ్యూల్డ్ కులాల్లో సంఖ్యాపరంగా మాల కులస్తులు, మాదిగ కులస్తులు ఎక్కువగా ఉన్నారు. 2001 భారత ప్రభుత్వం నిర్వహించిన జనగణన ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని షెడ్యూల్డ్ కులస్తుల్లో 49.2 శాతం మంది మాదిగ కులస్తులు, 41.6 శాతం మాల కులస్తులు ఉన్నారు. ప్రధానమైన పై రెండు సామాజిక వర్గాలూ సామాజికంగా తీవ్రమైన అణచివేతను అనుభవించాయి. భారత రాజ్యాంగంలో సామాజికమైన గౌరవాన్ని కల్పించడానికి, విద్య,ఉద్యోగం, అధికారం అవసరమని భావించిన రాజ్యాంగ నిర్మాతలు ఆ అవకాశం కల్పించేందుకు రిజర్వేషన్లను ఏర్పరిచారు.

షెడ్యూల్డు కులాలను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా వర్గీకరించాలనే డిమాండ్తో, 1994లో ఆంధ్రప్రదేశ్లోని ప్రకాశం జిల్లా, ఈదుమూడి గ్రామంలో మొదలైన ఉద్యమం, ఆ తర్వాత, ఐదారేళ్లలోనే రాష్ట్రమంతా విస్తరించింది. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన ఎంఆర్పీఎస్ ఇప్పటికీ వర్గీకరణ కోసం పట్టుపడుతుండగా, రాష్ట్ర విభజనతో పాటు చట్టపరమైన, న్యాయపరమైన, సాంకేతికమైన అనేక పరిణామాల వల్ల ఈ అంశం ఈనాటికీ ఎటూ తేలకుండానే మిగిలిపోయింది.

జనాభాపరంగా మాలలకన్నా మాదిగల సంఖ్య ఎక్కువ అయినప్పటికీ, విద్యా, ఉద్యోగావకాశాల్లో మాదిగలు చాలా తక్కువ స్థాయిలో ఉన్నారని 1996లో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ తేల్చింది. ఈ విషయంలో, మందకృష్ణ చెప్పిన వివరాల ప్రకారం, "ఆనాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80–90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారు." అంటే, రిజర్వేషన్ ద్వారా ఎస్సీలకు లభించిన ఉద్యోగాల్లో దాదాపు 80 శాతం మాలలకు, దాని ఉపకులాల వారికి దక్కగా, మాదిగ, దాని ఉపకులాలకు దక్కింది కేవలం సుమారు 20 శాతమే.

వర్గీకరణ అంశం కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితమైంది కాదు. పంజాబ్లో ఎస్సీ కోటాలో వాల్మీకీ, మజహబీ సిక్కులకు ప్రాధాన్యత కల్పిస్తూ గతంలో చట్టాలుండేవి. ఆ తర్వాత వాటిని న్యాయస్థానాల్లో సవాల్ చేశారు. తమిళనాడులో, జస్టిస్ ఎంఎస్ జనార్థనం నివేదిక ఆధారంగా, ఎస్సీలకున్న 16 శాతం కోటాలో 3 శాతాన్ని అరుంధతీయార్ కులానికి కేటాయించారు. బిహార్లో కూడా ఎస్సీల్లో అత్యంత వెనుకబడ్డ కులాలను గుర్తించడం కోసం 2007లో మహా దళిత్ కమిషన్ను ఏర్పాటు చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా ఆయా షెడ్యూల్డు కులాలకు వాటి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్ కోటా దక్కడం లేదు. అదే సమయంలో విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా కొన్ని షెడ్యూల్డు కులాలకే ఎక్కువ లాభాలు సమకూరాయి. పైగా వీటిలో తేడాలు కూడా ఉన్నాయి. ఒక రాష్ట్రంలో ఒక కులం నష్టపోతే, అదే కులం మరో రాష్ట్రంలో అధిక లబ్ధి పొందిన కులంగా ఉంది. ఉదాహరణకు, తెలుగు రాష్ట్రాల్లో మాది గలు నష్టపోయిన పక్షంగా ఉంటే, ఉత్తరాది రాష్ట్రాల్లో మాత్రం మాదిగలతో సమానమైన చమార్ కులస్థులు తమ జనాభా దామాషాను మించి లబ్ధిని పొందారు. కాబట్టి ఏ ప్రత్యేక కులానికీ దీనిపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించే ఉద్దేశం గానీ, అందుకు అవకాశాలు గానీ లేవు. అలాగే, దళితులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకునే పలు రాజకీయాపార్టీలు, వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయి. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా రాజీలేని పోరాటం చేశామని, మాదిగల పోరాటంలో న్యాయబద్ధతను గ్రహించి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పేర్కొన్నారు.. ఈ నిరంతర ఉద్యమకరుడికి ప్రతి మాదిగ, మాదిగ ఉప కులాల వారు అండగా ఉంది వర్గీకరణను త్వరగా సాధించుకోవాలి అని ఆశిస్తున్నాను..

## పొమ్మనలేక సాయిరెడ్డికి పొగబెట్టారా?

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

■ తన స్థానంలోకి కొత్త వ్యక్తులను తీసుకు రావటంపై కినుక ■ రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించ క్షణానే భగ్గుమన్న వైసిపి ■ కూటమి పార్టీకి లబ్ది చేకూరేలా నిర్ణయాలంటూ మండిపాటు ■ జగన్ విదేశాల నుంచి వచ్చే వరకు ఎందుకు ఆగలేకపోయారన్నదీ ప్రశ్నే ■ వ్యవవసాయం చేస్తానంటునే పరోక్ష రాజకీయాలు నడపేందుకు సమాయుత్తం



ఆంధ్రప్రదేశ్లో వైసీపీ పరిస్థితి నానాటికీ తిసికట్టు అన్నట్లు తయారవుతోంది. ఇప్పటికే చాలా మంది నేతలు గుడ్బై చెప్పగా.. ఇప్పుడు అధినేత జగన్కి అత్యంత ఆప్తుడైన విజయ్ సాయి రెడ్డి వెళ్లిపోతుండటం పార్టీకి అతిపెద్ద దెబ్బ. ఆయన ఇంకేదైనా పార్టీలోకి వెళ్తున్నారా అంటే.. అదీ లేదు. ఏకంగా రాజకీయాలకే గుడ్ బై చెబుతున్నారు. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత.. వైసీపీ గ్రాఫ్ అంతకంతకూ పడిపోతోంది. సంక్రాంతి తర్వాత ప్రజల్లోకి వెళ్తానన్న జగన్.. ఆ పని ఇంకా ప్రారంభించలేదు. కనీసం ప్రతిపక్షంగా కూడా పనిచెయ్యట్లేదనే విమర్శలు మూటగట్టుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విజయ్ సాయి రెడ్డి కూడా వెళ్లిపోతుండటం.. వైసీపీకి కోలుకోలేని దెబ్బ అనే టాక్ వినిపిస్తోంది.పార్టీలతో సంబంధం లేదు... నా వ్యక్తిగత కారణాలతో వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన ట్వీట్ చేశారు. ఎన్నో ఎళ్ల నుంచి జగన్తో ఉన్న సంబంధాన్ని వదులుకొని పూర్తిగా రాజకీయాల నుంచే తప్పుకోవడం తెలుగు రాష్ట్రాల్లోనే బిగ్ న్యూస్. ఓవైపు జగన్ నియోజకవర్గ పర్యటనలకు బయల్దేరుతున్న టైంలో పార్టీలో కీలకంగా ఉండే వ్యక్తి రాజీనామా చేయడం ఆ పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇప్పుడు ఈ నిర్ణయం వెనుకున్న కారణాలపై పెద్ద ఎత్తున డిబేట్ నడుస్తోంది.

అన్నట్లుగానే విజయసాయిరెడ్డి తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. తన లేఖను రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్కు అందజేశారు. శనివారం ఉదయం పదిన్నర గంటలకు తన రాజీనామా లేఖను ఆయనకు అందజేశారు. విజయసాయిరెడ్డి రాజీనామా స్టేట్మెంట్ వ్యవహారం తెలియగానే అధినేత జగన్ రాయబారం మొదలుపెట్టారు. ఈ క్రమంలో శనివారం విజయ సాయి రెడ్డి ఇంటిని తిరుపతి ఎంపీ గురుమూర్తి, పుల్లి సుభాస్ చంద్రబోస్లను పంపారు. వీఎస్ఆర్ నిర్ణయం మాకు ఆశ్చర్యం కలిగించిందన్నారు ఎంపీ గురుమూర్తి. ఇది ఒక విధంగా షాక్కు గురిచేసిందన్నారు. ఎందుకు ఈ తరహా నిర్ణయం తీసుకున్నారో తెలుసుకునేందుకు ఆయన ఇంటికి వచ్చారని తెలిపారు. విజయసాయి రెడ్డి తన వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్న ట్టు చెప్పి ఓ ట్వీట్ పెట్టినంత ఈజీగా సమస్యల్లేవని చర్చ నడుస్తోంది. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఆత్మవిశ్వాసం మెండుగా ఉండే విజయసాయి రెడ్డి లాంటి వ్యక్తి పార్టీని వీడటం వైసీపీ నేతలకే మింగుడు పడటం లేదు. అందుకే చాలా మంది విజయసాయిరెడ్డికి బాగా సన్నిహితులుగా ఉన్న వారికి ఫోన్ చేసి అసలేం జరిగిందని ఆరా తీస్తున్నారు. ఎందుకు ఇంతటి కఠిన నిర్ణయం తీసుకోవడానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. వైసీపీ పెట్టిన మొదట్లో విజయసాయి రెడ్డి ఏం చెబితే అదే జరిగింది. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చే వరకు ఆయ నది రెండో స్థానం. అధికారంలోకి వచ్చిన తర్వాత లెక్కలు పూర్తిగా మారిపోయినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అప్పటి వరకు పార్టీకి దూరంగా ఉంటూ సలహాలు ఇచ్చే సజ్జల రామకృష్ణ రెడ్డి లాంటి ప్రమేయం పెరిగిపోయింది. ఓవైపు సజ్జల, మరోవైపు సుబ్బారెడ్డి, అవినాష్ రెడ్డి లాంటి వాళ్లు జగన్ చుట్టూ చేరిపోయారని అందుకే ప్రయార్టీ తగ్గిపోయిందని గుసగుసలు అప్పట్లోనే వినిపించాయి. అధికారంలోకి రాక ముందు నుంచి కూడా ఉత్తరాంధ్ర బాధ్యతలు విజయసాయి రెడ్డి చూసుకునే వాళ్లు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అక్కడ భూదందాలు ఎక్కువ అయ్యాయని నేతల మధ్య విభేదాలు ఉన్నాయని ఫిర్యాదు వచ్చాయి. దీంతో ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని తప్పించి ఆ ప్లేస్లో వైవీ సుబ్బారెడ్డికి అప్పగించింది. అప్పడే ఎంపీగా కూడా కాలపరిమితి అయిపోవచ్చింది. మరోసారి ఛాన్స్ డౌటే అని అంతా అనుకున్నారు. కానీ అనూహ్యంగా రెండోసారి విజయసాయిరెడ్డికి అవకాశం జగన్ ఇచ్చారు. రెండోసారి ఎంపీగా విజయసాయి రెడ్డికి అవకాశం ఇవ్వడంతో జగన్తో సంబంధాలు చెడిపోలేదనే సంకేతాలు వైసీపీ ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా సిటూ ఇచ్చింది. పార్టీలో పరిస్థితి ఎలా ఉన్నాసరే బయటకు మాత్రం విజయసాయిరెడ్డికి ప్రయార్టీ తగ్గలేదనే సంకేతాలు బలంగా పంపించేది. కానీ పార్టీలో ఆ పరిస్థితి లేదన్నది చాలా మంది వైసీపీ నేతలు చెబుతున్నా మాట. అపాయింట్మెంట్ లేనిదే కలిసేందుకు కూడా ఆయన ఛాన్స్ లేదని టాక్ కూడా ఉంది. కేంద్రంతో, బీజేపీ నేతలతో ఉన్న సన్నిహిత సంబంధాలు కారణం గానే ఆ మాత్రం ప్రయా ర్టీ ఇచ్చారని మరో వర్గం వైసీపీ నేతలు అంటారు. జగన్ మోహా న్ రెడ్డికి ఇష్టం లేకపోయినా కేసుల, అపాం ఐం ట్మెంట్లు, ఇతర పనులు కావాలంటే కచ్చితంగా ఢిల్లీలో విజయ సాయి ఉండాల్సిందే. అందుకే ఆయనకు రెండోసారి ఎంపీగా అవకాశం ఇచ్చా రని అంటారు. పార్టీతో సంబంధం లేకుండా బీజేపీ తో ముఖ్యం గా మోదీ, అమిత్షాతో నేరుగా సంబంధాలు పెట్టు కోవడం కూడా ఆయనపై జగన్కు కాస్త అసంతృప్తిగా ఉండేవారిని అంటారు. విజయసాయిరెడ్డికి ఉత్తారంధ్ర ఇన్ఛార్జ్ బాధ్యతలు అయితే అప్పగించింది కానీ ఆయనపై వచ్చే వివాదాలు, విమర్శలపై పార్టీ అధికారికంగా ఎలాంటి స్టాండ్ తీసుకోలేదు. 2024లో అధికారం కోల్పోయిన తర్వాత ఓ అధికారి విషయంలో విజయసాయిరెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. అందులో నిజానిజాలు ఎలా ఉన్నప్పటికీ ఆ వివాదంలో పార్టీ విజయసాయి రెడ్డి స్టాండ్ తీసుకోలేదు. ఆయనకు మద్దతుగా ఎలాంటి కామెంట్స్ చేయలేదు. అంతే కాకుండా ఈ విషయంలో పార్టీలో ఉన్న వాళ్లే తనపై కుట్ర చేస్తున్నారనే కామెంట్స్ విజయసాయిరెడ్డే చేసిన విషయం మీడియాలో వచ్చింది. తర్వాత విశాఖలో ఆయన కుమార్తె భూ కబ్జాలపై ప్రభుత్వం చర్యలు తీసుకున్నటైంలో కూడా పార్టీ స్పందిచలేదు. న్యాయపోరాటంలో ఆయన సహాయంగా నిలబడింది లేదు. జగన్కు విజయలక్ష్మి, షర్మిల మధ్య చెలరేగిన వివాదంలో విజయసాయి రెడ్డి జోక్యం చేసుకోవడం కూడా ఆయనకు బ్యాడ్ ఎక్స్పీరియెన్స్ను మిగిల్చింది. షర్మిల ప్రెస్మీట్ పెట్టి నేరుగానే ఆయనపై విమర్శలు చేసింది. ఆ టైంలో కూడా పార్టీ సరిగా స్పందించలేదని విజయసాయిరెడ్డి సన్నిహితులు చెబుతుంటారు.

అన్నింటి కంటే ముఖ్యంగా కాకినాడ సెజ్ పోర్టు విషయంలో విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడు శరత్చంద్రారెడ్డి, జగన్పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. అధికారంలో ఉన్నప్పుడు బెదిరించి, అదిరించి వాటాలు లాక్కున్నారని కేవీ రావు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. దీనిపై ఏపీలో దర్యాప్తు సాగుతుండగానే ఈడీ కూడా జోక్యం చేసుకుంది. ఇప్పటికే విజయసాయి రెడ్డిని పిలిచి విచారించింది.

ఈ కాకినాడ సెజ్, పోర్టు విషయంలో ఇన్ని ఆరోపణలు వస్తున్నా, విచారణలు ఎదుర్కొంటున్నా పార్టీ నుంచి అనుకున్న సపోర్ట్ రాలేదట. కనీసం జగన్ మాట వరసకైనా పిలిచి ఏం జరిగిందని అడిగి భరోసా ఇచ్చే పని కూడా చేయలేదని విజయసాయిరెడ్డి సన్నిహితులు అంటారు. ఓవైపు ప్రత్యర్థుల నుంచి వస్తున్న విమర్శలు ఒక ఎత్తు అయితే ఉన్న పార్టీలోనే కనీస గౌరవం లేకపోవడం విజయసాయిరెడ్డిని బాధించింది. ఇలాంటి రాజకీయాల్లో ఉండటం కంటే బయట ఉండటం మేలనే భావనకు వచ్చారని సన్నిహితులు చెబుతున్నారు. ఎప్పటి నుంచి నలుగుతున్న ఈ నిర్ణయాన్ని ఇవాళ ప్రకటించారని అంటున్నారు.

ఈ నిర్ణయాన్ని స్వాగతించిన కొందరు నేతలు సజ్జలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన్ని ఆంధ్ర శశికళగా అభివర్ణించారు మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్. పార్టీకి రాజీనామా చేయడంతోపాటు ఎంపీ పదవికి కూడా రాజీనామా చేస్తానని చెప్పడం హర్షనీయమని అన్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాపై మాజీ మంత్రి సోమిరెడ్డి ఘాటుగా స్పందించారు. పాపాలన్నీ చేసేసి రాజకీయాల నుంచి తప్పుకోవడం విచిత్రంగా ఉందన్నారు. దోచుకున్న బ్లాక్మనీతో వ్యవసాయం చేస్తారా అని ప్రశ్నించారు. దోచుకున్న సొమ్మునంతా ప్రజల ముందు ఉంచారని డిమాండ్ చేశారు. సినీ నిర్మాత బండ్ల గణేష్ కూడా హాట్ కామెంట్స్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అనుభవించి కష్టాల్లో వదిలేయడం చాలా మంది రాజకీయ నాయకులకు ఫ్యాషన్ అయిపోయిందని కామెంట్ చేశారు. వీఎస్ఆర్ ట్వీట్పై కొందరు నేతలు రియాక్ట్ అవుతున్నారు. రాజీనామా తర్వాత ఆయన మాటల్లో మార్పు వచ్చిందని అంటున్నారు. ఈ మార్పుకు కారణమేంటి అంటూ చర్చించుకోవడం మొదలైంది. కమలనాథుల తరహాలో మాట్లాడుతున్నారని, ఆ పార్టీ నేతలు ఈ విధంగా దేశం కోసం మాట్లాడుతారంటూ గుర్తు చేస్తున్నారు. మొత్తానికి రేపో మాపో వీఎస్ఆర్కు కీలక పదవి అందుకోవడం ఖాయమని అంటున్నారు.

## ప్రజల హక్కులను కాపాడటమే రాజ్యాంగ లక్ష్యం

భారత రాజ్యాంగం ప్రజలకు రక్షాకవచం. అయితే రాజ్యాంగం సక్రమంగా అమలు కాబడితేనే ప్రజల హక్కులు కాపాడబడతాయి.జనాభా పరంగా ప్రపంచంలో రెండవ స్థానంలో ఉండి,ఎన్నో రకాల వైరుధ్యాలు అగుపించే సువిశాలమైన భారత దేశాన్ని సమైక్యంగా ఉంచుతూ,దేశ సార్వ భౌమత్వాన్ని కాపాడేందుకు ఒక పటిష్ఠమైన యంత్రాంగాన్ని నెలకొల్పాలనే సంకల్పంతో భారత రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది.రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం భారతదేశానికొక పటిష్ఠమైన రాజ్యాంగాన్ని రూపొందించడం.రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే పురుడుపోసుకుంది."పూర్ణ స్వరాజ్య" ప్రకటనకు ముందే భారత దేశానికి ఒక పటిష్ఠమైన రాజ్యాంగం అవసరమని ఎంతో మంది మేథావులు సూచించారు. దాని ఫలితం గానే 1946 డిసెంబర్ 6 వ తేదీన రాజ్యాంగ సభ ఏర్పడింది.రాజ్యాంగ రచన కోసం ఎంతో మంది అవిశ్రాంతంగా కృషిచేశారు.వీరిలో అంబేద్కర్ అగ్రగణ్యుడు. బ్రిటన్,అమెరికా,రష్యా,కెనడా, ఐర్లాండ్, జర్మనీ లాంటి సుమారు 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, తీవ్రకసరత్తు జరిపిన రాజ్యాంగపరిషత్ ఆయా దేశాల రాజ్యాంగా లలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. సుమారు 3 సంవత్సరాల నిర్విరామ కృషిఫలితంగా ఎట్టకేలకు భారతదేశానికొక పటిష్ఠమైన రాజ్యాంగం రూపొందించడం




జరిగింది.భారత రాజ్యాంగంలో కార్యనిర్వాహక వ్యవస్థ,శాసన వ్యవస్థ,న్యాయవ్యవస్థ భారత దేశాన్ని ముందుకు నడిపించడానికి ఏర్పాటు చేయబడ్డ పటిష్ఠమైన యంత్రాంగాలు. ఇందులో ఏ వ్యవస్థ పనిచేయక పోయినా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుం ది. ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమౌతుంది.భారత ప్రజాస్వామ్య మనుగడకు ఈ మూడు వ్యవస్థలు మూడు స్థంబాల వంటివి.భారత పౌరులకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఇవ్వబడ్డాయి. దేశం పట్ల ప్రజలకున్న బాధ్యతలను గుర్తుచేసి, కర్యోన్ముఖులను చేయడానికి 1976 సంవత్సరంలో పౌరులకు ప్రాథమిక విధులు కూడా అప్పగించడం జరిగింది. భారతదేశం లోని పౌరులకు ద్వంద్వ పౌరసత్వం ఉండదు. సమానత్వం,స్వేచ్ఛ,స్వాతంత్ర్యం,మత స్వేచ్ఛ, దోపిడీకి వ్యతిరేకమైన హక్కులు,విద్యా,సాంస్కృతిక హక్కులు, రాజ్యాంగపరమైన పరిహారపు హక్కులు పౌరులకు ఇవ్వబడ్డాయి.1950 జనవరి 26 వ తేదీన భారతదేశం సర్వసత్తాక,సామ్య వాద, లౌకిక,ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీని "గణతంత్ర దినోత్సవం( లేదా) రిపబ్లిక్ డే"గా యావద్భారతం జరుపుకుంటున్నది. ప్రజలు తమను తాము పాలించుకునే ప్రజాస్వామ్య ప్రక్రియను గణతంత్రం లేదా రిపబ్లిక్ అంటారు. భారతదేశంతో పాటు అమెరికా,ఫ్రాన్స్,ఆస్ట్రేలియా, బ్రెజిల్, డెన్మార్క్, న్యూజిలాండ్ వంటి దేశాలు లిఖిత రాజ్యాంగాలను కలిగి ఉన్నాయి. అమెరికాలో 235 సంవత్సరాల నుండి లిఖిత రాజ్యాంగం అమల్లో ఉంది. భారత దేశం గణతంత్ర దేశంగా 75 వసంతాలు పూర్తి చేసుకుని 76 వ సంవత్సరంలోకి ప్రవేశించింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశం సాధించిన విజయాలను,అపజయాలను అవలోకనం చేసుకోవాలి. ప్రజలను విద్యావంతులుగా చేయాలి.ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచాలి.హస్తిమశకాంతరంగా మారిన ప్రజల మధ్య ఆర్థిక అంతరాలను తగ్గించాలి. అవినీతి ని అరికట్టడంలో తాత్సారం చేయకూడదు. యువత ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలి. బలమైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని తీర్చిదిద్దాలి.

**– సుంకవల్లి సత్తిరాజు 9704903463.**

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనపై వందేభారత్ పరుగులు

జమ్ము: ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన జమ్మూకశ్మీర్‌లోని చీనాబ్ నదిపై నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ వంతెనపై మరో అద్భుతమైన దృశ్యం కనిపించింది. తొలిసారిగా వందేభారత్ రైలు దీనిపై పరుగులు పెట్టింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇక వివరాల్లోకి వెళ్తే.. సెమీ హైస్పీడ్ వందేభారత్ రైలును శనివారం భారత రైల్వే ప్రారంభించింది. కాత్రాలోని శ్రీ మాతా వైష్ణోదేవి రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు ఈ రైలు పరుగులు పెట్టింది. అయితే మార్గమధ్యంలో చీనా నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనపై ఈ వందేభారత్ రైలు ప్రయాణిస్తున్న రైలు దృశ్యాలు అబ్బురపరుస్తున్నాయి. కశ్మీర్‌లో అతిచల్లని వాతావరణాన్ని తట్టుకునేలా ఈ వందేభారత్ రైలును ప్రత్యేకంగా తయారుచేశారు. అత్యాధునిక హీటింగ్ వ్యవస్థలను ఈ రైల్లో ఏర్పాటు చేశారు. ఉధంపూర్ – శ్రీనగర్ – బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెను 2022లో నిర్మించిన సంగతి తెలిసిందే. నది గర్భం నుంచి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. ఈ రైల్వే బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. చైనాలో బెయిపాన్ నదిపై 275 మీటర్ల ఎత్తులో నిర్మించిన షుబాయ్ రైల్వే వంతెన ఇప్పటివరకు ప్రపంచంలోనే అతి ఎత్తైన రైల్వే వంతెనగా ఉండేది. అయితే చీనాబ్ నదిపై నిర్మించిన వంతెన ఈ రికార్డును బ్రేక్ చేసింది. ఇక్కడ మరో విషయం ఏంటంటే పారిస్‌లో ఉన్న ఐఫిల్ టవర్ ఎత్తు 312 మీటర్లు. దీంతో పోలిస్తే ఈ రైల్వే వంతెన ఎత్తు 47 మీటర్లు ఎక్కువగా ఉండటం మరో విశేషం.




# భారత్, ఇండోనేషియా మధ్య కీలక ఒప్పందాలు

● ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ప్రధాని మోడీ భేటీ ● రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం ఒప్పందాలు ● ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేలా నిర్ణయాలు
● ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేషియాకు ప్రాధాన్యమిస్తామన్న మోడీ
● నేడు రిపబ్లిక్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రబోవో సుబియాం



డిల్లీ: ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ , ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో , ప్రధాని మోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం దిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోదీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేసియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు. భద్రత రంగంలో ఈరోజు సంతకం చేసిన ఒప్పందం నేరాల నివారణ, శోధన, రక్షణచ, సామర్థ్య నిర్మాణంలో భారత్ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భారత ద్వైపాక్షిక వాణిజ్యం వేగంగా వృద్ధి చెందింది. గత సంవత్సరం ఇది 30 బిలియన్ డాలర్లను దాటింది.

ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనానౌకల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర రక్షణను బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరుదేశాలు పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేసియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. "2018లో నేను ఇండోనేషియా పర్యటన సందర్భంగా, మా భాగస్వామ్యాన్ని సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా ముందుకు తీసుకెళ్లాం" అని ప్రధాని మోదీ అన్నారు. ఈరోజు అధ్యక్షుడు ప్రబోవోతో పరస్పర సహకారం పై విస్తృత చర్చ జరిగింది. రక్షణ రంగంలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి, తయారీ, సరఫరాలో కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. భారతదేశ తొలి గణతంత్ర దినోత్సవానికి ఇండోనేషియానే ముఖ్య అతిథి. ఈసారి 75వ గణతంత్ర దినోత్సవానికి కూడా ఆ దేశమే ముఖ్య అతిథిగా హాజరవుతుండటం గర్వకారణం. ఇది ఒక చారిత్రక ఘట్టం. అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను నేను భారత్‌లోకి స్వాగతం పలుకుతున్నా" అని ఆయన పేర్కొన్నారు. పరస్పర సహకార భావనపై తామిద్దరం సమావేశంలో చర్చించినట్లు మోదీ తెలిపారు. "ఆసియాన్ కూటమిలో భారత్‌కు కీలకమైన మిత్రదేశం ఇండోనేసియా. ఇండో పసిఫిక్ ప్రాంతంలోనూ ఇండోనేషియాకు భారత్ చాలా ప్రాధాన్యతను ఇస్తుంది. ఆ సముద్ర జలాల్లో అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా అన్నిదేశాల నౌకల రాకపోకలు జరగాలనేది ఇరుదేశాల అభిమతం" అని భారత ప్రధాని చెప్పారు. చైనాను ఉద్దేశించి పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ కూటమిలోకి ఇండోనేసియా చేరికకు భారత్ మద్దతు తప్పకుండా ఉంటుందన్నారు. "ప్రంబానన్ హిందూ ఆలయ పరిరక్షణకు సాయం చేస్తాం. సముద్ర జలాల్లో భద్రత, సైబర్ సెక్యూరిటీ, ఉగ్రవాదాన్ని నిరోధించడం, తీవ్రవాద సంస్థలను నిర్వీర్యం చేయడం, నేర దర్యాప్తు, రెస్క్యూ విభాగాల్లో నైపుణ్యాల పెంపు వంటి అంశాలపై భారత్, ఇండోనేషియా పరస్పర సహకారాన్ని అందించుకోనున్నాయి. వీటికి సంబంధించిన ఒప్పందాలపై ఈరోజు సంతకాలు జరిగాయి" అని భారత ప్రధాని ప్రకటించారు. రెండు దేశాలకు చెందిన విపత్తు నిర్వహణ విభాగాలు కలిసి అభ్యసన విన్యాసాలు చేస్తాయన్నారు. గత కొన్నేళ్లలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం గణనీయంగా పెరిగింది. గతేడాది అది 30 బిలియన్ డాలర్లను దాటింది" అని ఆయన చెప్పారు. "ఫిన్ టెక్, ఆర్టిఫీషియల్





ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి విభాగాల్లో భారత్, ఇండోనేషియా సహకరించుకుంటాయి. వైద్యం, ఆహార భద్రతా రంగాలకు సంబంధించిన ఆధునిక సాంకేతికతను ఇండోనేషియాకు భారత్ అందిస్తోంది" అని మోదీ తెలిపారు. ఇండోనేషియాలోని బోరోబుదుర్‌లో బౌద్ధ దేవాలయం ఉంది. అక్కడున్న ప్రంబానన్ హిందూ ఆలయం పరిరక్షణకు కూడా భారత్ సహాయాన్ని అందిస్తుంది" అని ప్రధాని వెల్లడించారు.

**ఇండోనేషియా అధ్యక్షుడుకి ఘన స్వాగతం...**

భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ క్రమంలో . సుబియాంటో శనివారం భారతదేశానికి చేరుకున్నారు. ఆయనకు రాష్ట్రపతి, ప్రధాని మోడీ ఘన స్వాగతం పలికారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఈరోజు (శనివారం) ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సమావేశం అయ్యారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో నాల్గవ వ్యక్తి. ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రధాని మోడీ ఇండోనేషియా అధ్యక్షుడికి స్వాగతం పలికారు. భారతదేశ తొలి గణతంత్ర దినోత్సవానికి ఇండోనేషియా ముఖ్య అతిథి దేశంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పుడు మరోసారి భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ఇండోనేషియా మరోసారి ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం గర్వకారణం. అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను భారతదేశానికి స్వాగతిస్తున్నాను అన్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మాట్లాడుతూ.. "భారతదేశానికి నా మొదటి అధికారిక పర్యటన సందర్భంగా నాకు లభించిన గౌరవానికి కృతజ్ఞతను తెలుపుతున్నాను. ఈరోజు అధ్యక్షుడు నన్ను ఎంతో గౌరవంగా స్వాగతించారు. ప్రధానమంత్రి మోడీ, ఆయన ప్రభుత్వం, నేను, నా ప్రభుత్వం మధ్య చాలా విస్తృత చర్చ జరిగింది." అన్నారు.

# ప్రపంచ దేశాలకు ఆర్థిక సాయం నిలిపివేత

● అమెరికా కొత్త సర్కారు తాజా నిర్ణయం ● పలు వైద్య కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిలచిపోయే చాన్స్
● ఈ జాబితాలో ఇజ్రాయెల్, ఈజిప్ట్ దేశాలను మినహాయింపు
● అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో ప్రకటన

వాషంగ్టన్ : ప్రపంచంలోని అన్ని దేశాలకు ఆర్థిక సాయం అమెరికా నిలిపివేసింది. అన్ని దేశాలకు తక్షణమే ఆర్థిక సాయం నిలిపివేస్తున్నట్లు అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో శుక్రవారం రాత్రి (జనవరి 24, 2025)న ప్రకటించారు. అయితే ఈ జాబితాలో ఇజ్రాయెల్, ఈజిప్ట్ దేశాలను మినహాయించారు. ఈ రెండు దేశాలకు మిలిటరీ సాయం, ఆర్థిక సాయం అమెరికా అందిస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు. ప్రపంచంలోని అన్ని అమెరికా రాయబార కార్యాలయాలకు మార్క్ రూబియో ప్రభుత్వ నిర్ణయాలను తెలియజేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త విదేశీ పాలసీల ప్రకారమే ఈ ఆదేశాలు జారీ అయ్యాయని 'ది న్యూ యార్క్ టైమ్స్' ప్రచురించింది. ఈ కథనం ప్రకారం.. అమెరికాను ఆర్థికంగా బలపరిచేందుకే ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ ఆదేశాల ప్రకారం.. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల సాయంతో రష్యా యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్ కు కూడా ఆర్థిక సాయం ఆపివేయబడింది. అన్ని ప్రపంచ దేశాలకు తక్షణమే ఆర్థిక సాయం నిలిపివేయబడింది, ఏదైనా అత్యవసర కార్యక్రమాల కోసం లేదా మినహాయింపుల కోసం సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో ఆమోదం ఉంటే ఆ దేశాలకు మాత్రమే ఆర్థిక సాయం కొనసాగించడం జరుగుతుందని ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా తీసుకున్న ఈ కఠిన నిర్ణయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పలు వైద్య కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్థాంతరంగా నిలిచిపోనున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం కోసం అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ అనుమతించిన మిలిటరీ ఆర్థిక సాయం కూడా నిలిచిపోనుంది. కానీ మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో అమెరికాతో సన్నిహిత సంబంధాలు కలిగిన ఇజ్రాయెల్, ఈజిప్ట్ దేశాలకు మాత్రం అమెరికా నుంచి ఆర్థిక సాయం కొనసాగుతుంది.

ప్రతీ సంవత్సరం ఇజ్రాయెల్ కు మిలిటరీ ఆర్థిక సాయం కోసం అమెరికా 3.3 బిలియన్ డాలర్లు అందిస్తోంది. ఈ సాయంతోనే ఇజ్రాయెల్ ఇంతకాలం గాజాలో హమాస్ తో యుద్ధం చేస్తూ ఉంది. మరోవైపు గల్ఫ్ దేశాల్లో ఇజ్రాయెల్ దేశంతో 1979లో శాంతి సంధి చేసుకున్నందుకు ఈజిప్ట్ కు అమెరికా భారీగానే ఆర్థిక సాయం అందిస్తోంది. అమెరికాలో అధికారం చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ 90 రోజుల పాటు ప్రపంచ దేశాలకు ఆర్థిక సాయం నిలిపివేస్తానని ముందే చెప్పారు. ఈ మేరకే సెక్రటరీ ఆఫ్ స్టేట్ తాజాగా ప్రకటన జారీ చేశారు. అయితే ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా ప్రపంచంలో అమెరికా ప్రభావం తగ్గిపోతుందని, అమెరికా మిత్ర దేశాలే ఇకపై పోటీదారులగా మారే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచదేశాలకు అమెరికా అన్ని రకాల ఆర్థిక సాయం నిలిపివేయడంతో ప్రపంచంలో తయారీ రంగం సంక్షోభానికి గురి అయ్యే ప్రమాదముంది. దీంతో పాటు విద్య, వైద్య, మానవతా సేవల కార్యక్రమాలు వెంటనే నిలిచిపోనున్నాయి.

ఉదాహరణకు యుద్ధం కారణంగా ఉక్రెయిన్ లో గర్భిణీ మహిళలకు ఉచిత వైద్యం, టీకా కార్యక్రమాలు ఆగిపోనున్నాయి. ఈ కార్యక్రమాలకు ఆర్థిక సాయం కొనసాగించాలని ట్రంప్ ఆదేశాల్లో వీటికి మినహాయింపు ఇవ్వాలని ఇప్పటికే ఉక్రెయిన్ వైద్య రంగం అమెరికాకు అభ్యర్థిన చేసింది. కానీ 90 రోజుల వరకు ఎలాంటి ఆర్థిక సాయం అందించేది లేదని అమెరికా స్పష్టం చేసింది. మరోవైపు



గాజాలో కాల్పుల విరమణ చేసినందుకే ఇజ్రాయెల్ కు ఆర్థిక సాయం కొనసాగిస్తున్నామని తెలిపింది. అయితే గాజాలో, ఆఫ్రికాలోని సుడాన్ దేశంలో కరువు, ఆకలి చావులు కేసులు వందల సంఖ్యలో పెరిగిపోతున్నాయి. కానీ అమెరికా మాత్రం ప్రపంచ ఆరోగ్య సంస్థకు నిధుల అందించేది లేదని ప్రకటించింది. దీంతో గాజాలో ఆరోగ్య సంకోభం నెలకొంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక చివరగా అమెరికా నిర్ణయంతో అందరికంటే ఎక్కువగా నష్టపోయేది ఉక్రెయిన్, జార్జియా, తైవాన్ లాంటి దేశాలు. ఈ దేశాలు తమ మిలిటరీని అమెరికా నిధులతోనే నిర్వహిస్తున్నాయి. అందుకే ఈ దేశాల ప్రతినిధులు తమకు నిధులు కొనసాగించాలంటూ అమెరికా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాయి.

## ఓటే... ప్రజాస్వామ్యంపై విశ్వాసానికి నిదర్శనం

● ఓటు హక్కును వినియోగంలో సంకుచిత మనస్తత్వం తగదు ● వివక్ష, ప్రలోభాలకు అతీతంగా వ్యవహరించాలి ● బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుల అందజేత ● జాతీయ ఓటర్ల దినోత్సవంలో రాష్ట్రపతి ముర్ము




న్యూఢిల్లీ: ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంపై విశ్వాసం కలిగి ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేప్పుడు సంకుచిత మనస్తత్వం, వివక్ష, ప్రలోభాలకు అతీతంగా ఎదగాలనే దృఢ సంకల్పాన్ని కలిగి ఉండాలని తెలిపారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. అవగాహన ఉన్న ఓటర్లే ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తారని నొక్కి చెప్పారు. భారత ప్రజాస్వామ్యం ప్రపంచ సమాజానికి ఉదాహరణగా నిలుస్తుందనే పూర్తి నమ్మకం తమకు ఉందన్నారు. పోలింగ్‌లో నూతన సాంకేతికత, సరికొత్త సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి పని చేస్తున్న ఎలక్షన్ కమిషన్‌ను ప్రశంసించారు. పోల్ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. మన ప్రజాస్వామ్యం అతి పెద్దది మాత్రమే గాక పురాతనమైనది కూడా కావడం మనకు గర్వకారణమని చెప్పారు. ఎన్నికల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం దేశ అభివృద్ధికి ఒక ముఖ్యమైన సంకేతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ , చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ , ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, ఎస్ఎస్ సంధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్ర, జిల్లా అధికారులకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డులను ముర్ము అందజేశారు. కాగా, 1950 జనవరి 25న దేశంలో ఎన్నికల సంఘాన్ని స్థాపించారు. ఓటర్లకు తమ ఓటు హక్కుపై అవగాహన కల్పించే లక్ష్యంతో 15 ఏళ్లుగా జాతీయ ఓటర్ల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

## మూడేళ్లలో యుమునా నది శుభ్రం

● 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ ● మెట్రోలో విద్యార్థులకు ఉచిత ప్రయాణం ● అనధికార కాలనీలలోని ప్రజలకు పూర్తి యాజమాన్య హక్కులు
● బీజేపీ మేనిఫెస్టో 'సంకల్ప పత్ర' పార్ట్-3 విడుదల
● ఇచ్చిన హామీలను ఆప్ నెరవేర్చలేదని అమిత్‌షా విమర్శలు




ఢిల్లీ : ఢిల్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు అధికార, విపక్ష పార్టీలు వరాలు జల్లులు కురిపిస్తున్నాయి. ఇప్పటికే రెండు విడుదతల్లో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ .. తాజాగా మరో మేనిఫెస్టోను ప్రకటించింది. సంకల్ప పత్ర పార్ట్ -3 పేరుతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల గురించి వివరించారు. ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే మూడేళ్లలో యమునా నదిని శుద్ధి చేస్తామని కేంద్ర హోమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. దిల్లీలోని 1700 అనధికార కాలనీలలోని ప్రజలకు పూర్తి యాజమాన్య హక్కులను అందిస్తామని చెప్పారు. గిగ్ వర్కర్లకు, కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపడతామని అన్నారు. జాతీయ కామన్ మొబిలిటీ కార్డు కింద ఏడాదికి రూ.4వేల ఖర్చు వరకు బడిల్లో మెట్రోలో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించేందుకు వెసులుబాటు కల్పిస్తామని అమిత్ షా అన్నారు. దిల్లీలో ఖాళీగా ఉన్న 50 వేల ప్రభుత్వ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేస్తామని, 20 లక్షల స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తామని చెప్పారు. గ్రాండ్ మహాభారత్ కారిడార్‌ను అభివృద్ధి చేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి రాగానే తొలి కేబినెట్ సమావేశంలో చర్చించి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తామని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో యుమునా నదిని పూర్తిగా శుభ్రం చేయిస్తామని, గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

1,700 అనధికార కాలనీలలో కొనుగోలు, అమ్మకంతో పాటు నిర్మాణం ఇలా పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తామని అమిత్ షా తెలిపారు. రూ.10 లక్షల ఆరోగ్య బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు అబద్ధాలు చెప్పేవారిని, మోసగాళ్లను సాగనంపే ఎన్నికలని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దిల్లీలో అమలులో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని అమిత్ షా స్పష్టం చేశారు. దిల్లీలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం రూ.41,000 కోట్లు, రైల్వే లైన్లు వేయడానికి రూ.15,000 కోట్లు, విమానాశ్రయాలకు రూ.21,000 కోట్లు ఖర్చు చేసిందని షా అన్నారు. కేజ్రీవాల్ హయాంలో దిల్లీలో ఎన్నడూ లేనంత స్థాయిలో అవినీతి పెరిగిందని ఆరోపించారు. లండన్‌లోని థేమ్స్ నదిలా యమునా నదిని మారుస్తానని కేజ్రీవాల్ చెప్పారన్నారు. అందులో మునిగి తెలుతానన్న కేజ్రీవాల్ హామీ ఏమైందంటూ అమిత్ షా విమర్శించారు. ఫిబ్రవరి 5న దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆప్, బీజేపీ, కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తున్నాయి.

# పుణేను వణికిస్తున్న గులియన్ బారే సిండ్రోమ్

● ఇప్పటికే వ్యాధి బారిన 73 మంది పౌరులు
● పెద్ద ఎత్తున ఈ వ్యాధి కేసులు నమోదు అవుతుండటంతో ఆందోళన ● పెద్ద ఎత్తున రక్షణ చర్యలకు దిగిన వైద్యారోగ్య శాఖ
● పుణే జిల్లా వ్యాప్తంగా ఇంటింటా సర్వేలతో.. జీబీఎస్ సోకిన వాళ్లను గుర్తింపు



ముంబై : మహారాష్ట్ర ప్రజల్లో గులియన్ బారే సిండ్రోమ్ గుబులు రేపుతుంది. అరుదైన న్యూరోలాజికల్ డిజార్డర్ అయిన జీబీఎస్.. పుణేలో ఎక్కువ మందికి సోకుతున్నట్లు వైద్యులు ప్రకటించారు. ఇప్పటి వరకు దీని బారిన 73 మంది పడగా.. 14 మందిని వెంటిలేటర్‌పై ఉంచినట్లు సమాచారం. అదృష్టవశాత్తు దీని వల్ల ఇప్పటి వరకు ఎవరూ ప్రాణాలు కోల్పేదు. కానీ వైద్యారోగ్య శాఖ మాత్రం పుణే జిల్లా వ్యాప్తంగా ఇంటింటా సర్వేలు మొదలు పెట్టింది. గులియన్ బారే సింద్రోమ్ బారిన పడ్డారని తెలిస్తే వెంటనే వారిని ఆస్పత్రులకు తీసుకుని పోతున్నారు. అలాగే ఈ వ్యాధి ఏంటి, లక్షణాలు ఎలా ఉంటాయి, చికిత్స ఎలా తీసుకోవాలో కూడా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. పుణేలో గులియన్ బారే సింద్రోమ్ బాధితుల సంఖ్య రోజురోజుకి పెరుగుతండగా.. ఆసుపత్రుల వైద్య బృందాలన్నీ అప్రమత్తం అయ్యాయి. ఈక్రమంలోనే వైద్యారోగ్య శాఖకు ఈ విషయాలను వివరించి జిల్లా వ్యాప్తంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈక్రమంలోనే వైద్యాధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వేలు చేస్తూ.. లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తంగా 7 వేల 200 ఇళ్లలో ఈ సర్వేలు చేపట్టారు. అలాగే ఈ వ్యాధి సోకిన వారికి ఇచ్చే ఇంజక్షన్లు, మందుల నిల్వలను అన్ని ఆస్పత్రుల్లోనూ అంతకంతకూ ఎక్కువ మోతాదులో ఉంచుతున్నారు. ఇప్పటి వరకు 73 మంది ఈ వ్యాధి బారిన పడగా.. 44 మంది పుణే రూరల్‌కు చెందిన వాళ్లు కాగా, 11 మంది పుణే కార్పొరేషన్ ప్రాంతానికి చెందిన వాళ్లు. అలాగే మరో 15 మంది పంప్రి–చించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన వాళ్లు , డీఎస్‌కే విశ్వ నుంచి 8, నాందేడ్ నగరం నుంచి 7, ఖడక్ వాసలా నుంచి ఆరుగురు రోగులు ఉన్నారు. ఇందులో ఐదేళ్ల కంటే తక్కువ వయసు ఉన్నవారు ముగ్గురు ఉండగా, 6–18 ఏళ్ల వయసు వరకు ఉన్నవారు 18 మంది వరకు ఉన్నారు. ఏడుగురు రోగులు మాత్రం 60 ఏళ్లకు పైబడిన వారే అని వైద్యులు తెలిపారు.

**అసలి గులియన్ బారే సిండ్రోమ్ అంటే...**

గులియన్ బారే సిండ్రోమ్ అనేది అరుదైన నాడీ సంబంధిత వ్యాధి. ఇది శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థపై దాడి చేస్తుంది. ఈ వ్యాధి సోకిన వారందరిలోనూ నరాల బలహీనత, తిమ్మిర్లు, పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువగా కనపడుతాయి. అయితే ఈ వ్యాధి సోకిన వాళ్లు ఎక్కువ మంది త్వరగానే కోలుకుంటున్నారు.

**దీని లక్షణాలు ఎలా ఉంటాయంటే..!**

ముందుగా కండరాల నొప్పి మొదలవుతుంది. నడవడానికి, పనులు చేసుకోవడానికి కూడా కష్టం అవుతుంది. అలాగే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుంటారు. మాట్లాడడం, మింగడం కూడా చాలా కష్టంగా అనిపిస్తుంది. అలాగే దృష్టి సమస్యలను కూడా ఎదుర్కుంటారు. జీబీఎస్ లక్షణాలు రోజులు లేదా కొన్ని వారాల పాటు అభివృద్ధి చెందుతాయి. లక్షణాలు కనిపించిన మొదటి రెండు వారాల్లోనే చాలా మంది బలహీనతతో అత్యంత తీవ్రమైన దశకు చేరుకుంటారు. మూడో వారం నాటికి మరింత బలహీనపడుతుంటారు.

# శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ బీసీలకు అవకాశం ఇవ్వాల్సిందే

● ఒకవైపు బీసీ గణన చేస్తూ ఇంకొక వైపు అగ్రకులాలకు టికెట్లు ఎలా కేటాయిస్తారు ● ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు టికెట్లు ఇవ్వని పార్టీలకు ఇక రాజకీయ సమాధే ● కాంగ్రెస్, బిజెపి బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి
● ఓట్లు బీసీలవి.. సీట్లు అగ్రకులాలకు ఇస్తే ఒడిస్తాం ● రాహుల్ కాంగ్రెస్ అయితే బీసీలకు టికెట్ ఇవ్వండి
● రెడ్డి కాంగ్రెస్ అయితే రెడ్డికే ఇవ్వండి ● బీసీ నేతలు ప్రసన్న హరికృష్ణ, పూల రవీందర్‌లకే బీసీల మద్దతు
● బీసీ మేధావుల, ఉద్యోగ, ఉపాధ్యాయ, కుల సంఘాల సమావేశం డిమాండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధిబీ వచ్చే మార్చ్ లో తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మూడు శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాల్సిందేనని టిక్కెట్లు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ రాజకీయ పతనం తప్పదని బీసీ మేధావులు ఉద్యోగ ఉపాధ్యాయ కుల సంఘాల సమావేశం సంయుక్తంగా హెచ్చరించింది. శని హైదరాబాదులోని లకిడికపూల్ లో ఉన్న హోటల్ అశోకాలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాసనమండలి ఎన్నికలు బీసీల పాత్ర భవిష్యత్ కార్యాచరణ పై బీసీ మేధావులు బీసీ సంఘాలు బీసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమాసానికి బీసీ మేధావులతోపాటు బీసీ విద్యావేత్తలు ఉద్యోగ సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు 100 బీసీ కుల సంఘాల విద్యార్థి యువజన మహిళా సంఘాల నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమావేశానికి ప్రధానంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య,బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాదుల శ్రీనివాస్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ బాగయ్య లు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓట్లు బీసీలవి అయితే సీట్లు అగ్రకులాలకు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అనవాయితీగా మారిందని అధికారం లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకొక మాట మాట్లాడుతుందన్నారు

కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకే టికెట్ ఇస్తే రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగలను చేసేది నిజమే అయితే ఈ శాసనమండలి ఎన్నికల్లో కరీంనగర్, నిజాంబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా బిసి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు, నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిసి అభ్యర్థి అయినటువంటి పూల రవీందర్ కు మద్దతు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలైన పిఆర్టియు, యుటిఎఫ్, టిఎస్టిఎఫ్, అన్ని సంఘాలు అగ్రకుల రెడ్డి అభ్యర్థులను బరిలోకి దింపుతున్నారని రెండు మూడు శాతం లేని అగ్రకులాలను బరిలోకి దింపితే వారికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తామని తెలపడం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మిత్ర పక్షాలకు మద్దతిస్తామని కరీంనగర్ నిజాంబాద్, మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బరిలో నిలుపుతామని పేర్కొన్నారని, కనీసం పట్టభద్రుల అభ్యర్థి అయిన బీసీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

లేదా రెడ్డి కాంగ్రెస్ న అంటు వారు ప్రశ్నించారు ,నిజంగా రాష్ట్రంలో ఉన్నది రాహుల్ కాంగ్రెస్ అయితే బీసీలకు టికెట్ లు ఇవ్వాలని, రెడ్డి కాంగ్రెస్ అయితే రెడ్లకే టికెట్లు ఇవ్వాలని వారు సవాల్ విసిరారు. కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నియోజకవర్గం శాసనమండలి పట్టభద్రుల అభ్యర్థిగా ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసిన ప్రసన్న హరికృష్ణ అలాగే నలగొండ ఖమ్మం వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ శాసన మండల అభ్యర్థిగా బరిలో ఉన్న పూల రవీందర్ కి బీసీల మద్దతు ఉంటుందని వారిని భారీ మెజార్టీతో గెలిపించి చట్టసభలకు బీసీల అంతా ఐక్యమై పంపిస్తామని వారు ప్రకటించారు. రాజకీయ పార్టీలకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగే శాసనమండలి ఎన్నికలే బీసీలకు టికెట్లు ఇవ్వడం రాజకీయ పార్టీలు ఒక అవకాశం గా తీసుకోవాలని లేకుంటే



భవిష్యత్తులో అగ్రకుల రాజకీయ పార్టీలు బీసీల అగ్రహానికి గురై తమ గోతిని తామే తవ్వుకుంటాయని అంతిమంగా అగ్రకుల రాజకీయ పార్టీలకు రాజకీయా సమాధితో బీసీలకు రాజకీయ శకం ఆరంభమవుతుందని 2029లో బీసీల రాజకీయ అధికారానికి ఎమ్మెల్సీ ఎన్నికలేపునాదికానున్నాయని వారు హెచ్చరించారు. బీసీ కులగన చేసి కూడా బీసీలకు టికెట్లు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీని భవిష్యత్తులో బీసీలు ఇక ఎప్పటికీ నమ్మరని ఈ విషయాన్ని రాహుల్ గాంధీ దృష్టి కూడా తీసుకుపోతామని వారు ప్రకటించారు. ఈ సమావేశం లో బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థులు పూల రవీందర్, ప్రసన్న హరికృష్ణ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యం. చంద్రశేఖర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు రమ, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, వివిధ బీసీ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వేముల వెంకటేష్, కోల శ్రీనివాస్ దీటి మల్లయ్య గౌడుగు మహేష్ యాదవ్, బాలకృష్ణ నాయి పిట్ల నగేష్ ముదిరాజ్, మాదేశి రాజేందర్, వారాల శ్రీనివాస్, హౌల జగన్నాథం, నరహరి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, కొమురయ్య, సింగం నగేష్, అయిలి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.







# దేశభక్తిని పెంపొందించే గణతంత్రం

## దేశ గొప్పతనం బాల్యం నుంచి బోధన తప్పని సరి కావాలి

**భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది. బ్రిటీష్ పాలనతో పూర్తి తెగతెంపులు చేసుకుంటూ.. నాటి నుంచే భారత్ స్వతంత్ర గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. ప్రతి యేటా ఆ రోజున రిపబ్లిక్ డేగా యావత్ దేశం వేడుకలు జరుపుకుంటుంది. దేశ విజయ గాథలను స్మరించుకుంటూ.. నూతన ఉత్తేజంతో కొత్త లక్ష్యాల వైపు అడుగులు వేయించేందుకు దేశ పౌరులకు రిపబ్లిక్ డే పండుగ ప్రేరణగా నిలుస్తోంది. 1930లో పూర్ణ స్వరాజ్ (సంపూర్ణ స్వాతంత్ర్యం) ప్రకటన జ్ఞాపకార్థం జనవరి 26ని ఎంచుకున్నారు. రిపబ్లిక్ డే అనేది భారతదేశం యొక్క ఐక్యత మరియు ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచే జాతీయ గర్వకారణ ఘట్టం. భారతదేశం బ్రిటిష్ ఆధిపత్యం నుండి సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మారడాన్ని సూచిస్తుంది. ఇది దేశం యొక్క మార్గదర్శక సూత్రాలుగా న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం స్థాపనను సూచిస్తుంది.**

"పిల్లలు ఉద్యానవనంలో మొగ్గల్లాంటి వారు. వారు దేశ భవిష్యత్తు మరియు రేపటి పౌరులు. కాబట్టి వారిని జాగ్రత్తగా మరియు ప్రేమగా పెంచాలి" అని మన భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారు చెప్పారు.అంటే, నేటి బాలలే భావిభారత ముఖచిత్రాన్ని మార్చే మూల స్తంభాలు. కుల మతాల విద్వేషాలు, అవినీతి రాజకీయాలు రాజ్యమేలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశం యొక్క గొప్పతనం, భారత రాజ్యాంగ విలువలను నేటి బాలలకు వారి బాల్యం నుంచే ఒక స్ఫూర్తిగా బోధిస్తూ వారిలో దేశభక్తిని పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**భారతదేశాన్ని ఎందుకు గణతంత్ర దేశమంటారు:** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలయింది. 2 సంవత్సరాల,11 నెలల, 18 రోజుల సమయం పట్టిన అతి పెద్ద లిఖితపూర్వక భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించి జనవరి 26 1950 న అమలు చేయడంతో భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. ఆ రోజునే మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. గణం అంటే ప్రజలు, తంత్రం అంటే పాలన. గణతంత్రం అంటే ప్రజాపాలన. రాజు రాచరికం లేని దేశం. ప్రజలే ప్రభువులుగా ఉండే దేశం. అదే గణతంత్ర దేశం.

**దేశాభివృద్ధిలో భారత రాజ్యాంగం పాత్ర చాలా విశిష్టమైనది:** మన దేశ జీవన విధానంలో ప్రత్యేకమైన భిన్నత్వంలో ఏకత్వం కొనసాగడానికి రాజ్యాంగం చాలా పెద్ద కీలక పాత్ర పోషించింది. భారత రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడినది. ప్రజలు కుల, మత, భాష, లింగ, ప్రాంత, జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా దేశ ప్రజలం దరూ హాయిగా జీవించటానికి భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కు కల్పించింది. ప్రజలంతా ఒకటే అనే భావన చిన్నారుల మనసుల్లో నాటేందుకు, సామాజిక, ఆర్థిక అంతరాలు మనుషులను దూరం చేయకూడదనే సమతా భావం పసి హృదయాలలో పెంపొందించేందుకు, బాలలకు వారి బాల్యం నుండే రాజ్యాంగ విలువలు బోధించాలి. ఒక రాజ్యాంగం ఎంత మంచిదైనా, గొప్పదైన కావచ్చు కానీ దానిని అమలు చేసే వాళ్ళు చెడ్డవారైతే అది పనిచేయదని డాక్టర్ అంబేద్కర్ చెప్పిన మాటలని మనం ఎప్పుడూ మర్చిపోరాదు. భారత రాజ్యాంగం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైనా వుంది. యావత్తు భారతదేశం తన 76వ గణతంత్ర దినోత్సవ పండగను జరుపుకుంటున్న నేపథ్యంలో, దేశ గొప్పతనం, రాజ్యాంగ విలువలు, దేశం భక్తి అనే విశిష్ట అంశాలను ఒకసారి మననం చేసుకోవడం ప్రతి భారతీయ పౌరుడి ప్రథమ కర్తవ్యం. దేశభక్తి అనేది బాల్యం నుంచే నరన రా లలో పెంపొందించుకోవాల్సిన జాతీయ అంశం. దేశంలోని ప్రతి పౌరుడు గర్వంతో చాటి చెప్పుకొనేదే దేశభక్తి . దేశభక్తిని పెంపొందించడంలో బాల్యం నుంచే దేశం యొక్క గొప్పతనాన్ని,రాజ్యాంగ విలువలను బోధించడం మన జాతి మనుగడకు చాలా అవసరం.

**దేశభక్తి–విద్య పాత్ర:** చిన్నారుల్లో దేశభక్తిని పెంపొందించడంలో విద్య విశిష్టమైన పాత్రను పోషిస్తుంది. అన్ని విద్యాసంస్థలు దేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం, రాజ్యాంగం, దేశం ఎదుర్కొన్న న వా ళ్ళ్ల మరియు దేశం సాధించిన విజయాలకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశాలుగా చేసి విద్యార్థుల్లో స్ఫూర్తి కలిగే విధంగా బోధించాలి. దేశానికి సంబంధించిన అనేక అంశాలు పాఠ్యాంశాలుగా ఉన్నప్పటికీ, వాటిని కేవలం మార్కులను సంపాదించడం కోసమే బోధించడం జరుగుతుంది. ఈ పద్ధతి తప్పనిసరిగా మారాలి. దేశంలోని ప్రతి పౌరుడికి దేశం గొప్పతనం, రాజ్యాంగం తెలియాలనేది ప్రాథమిక అశం కావాలి. వివిధ బోధన పద్ధతుల ద్వారా పిల్లల్లో దేశభక్తిని పెంపొందించవచ్చు. అవి ఏమిటంటే.. 1.కదా కథనం: దేశ ఎదుగుదలకు, అభివృద్ధికి దోహదపడిన జాతీయ నాయకుల, వీరుల, స్వాతంత్ర సమరయోధుల, మరియు అన్ని రంగాలలోని ప్రముఖ వ్యక్తుల యొక్క వీర గాధలను, జీవిత చరిత్రలను పిల్లలకు స్ఫూర్తిదాయకంగా బోధించాలి. 2.ఇంట్రాక్టివ్ లెర్నింగ్: దేశం యొక్క భౌగోళిక పరిస్థితులు, చరిత్ర, సంస్కృతి, వారసత్వం మరియు భారత రాజ్యాంగానికి సంబంధించిన క్విజ్లు, ఆటలు మరియు పజిల్స్ వంటి ఇంట్రాక్టివ్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధించాలి. 3.ప్రాజెక్ట్ ఆధారితాభ్యాసం: అంతరిక్ష ప్రయోగాలు, శాస్త్రీయ ఆవిష్కరణలు, దేశ సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన ప్రాజెక్టులను చేయమని పిల్లను ప్రోత్సహించవలెను. 4.జాతీయ చిహ్నాలు మరియు ఆచారాలు గురించి బోధించడం: జాతీయ జెండా, గీతం, దేశ ఆచారాలు మరియు చిహ్నాల వెనుక ఉన్న చరిత్ర, ప్రాముఖ్యతల గురించి మాట్లాడేలాగా విద్యార్థులను తయారుచేయడం మరియు వారు స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవాలలో తప్పనిసరిగా పాల్గొని మాట్లాడే విధంగా ప్రోత్సహించండి.



**బోధన–అవకాశాలు:**
అనేక సవాళ్లు ఉన్నప్పటికీ పిల్లల్లో దేశభక్తిని పెంపొందించడానికి మంచి అవకాశాలు కూడా ఉన్నాయి. అవి ఏమిటంటే.. 1.సాంకేతికతను సమగ్ర పరచడం: దేశ గొప్పతనాన్ని ఆకర్షణీయంగా స్ఫూర్తిదాయకంగా బోధించడానికి విద్యాపరమైన యాప్లు, వెబ్సైట్లు వంటి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు. 2.ప్రత్యేక బోధన తరగతులను ఏర్పాటు చేయడం: నిపుణుల చేత ప్రత్యేక బోధనా తరగతులను విద్యార్థులకు (జస్ట్ లెక్చర్స్) ఏర్పాటు చేయడం, దేశ విశిష్టతను చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం వాటిలో విద్యార్థులు పాల్గొనేలాగా ప్రోత్సహించడం మరియు అన్ని జాతీయ అవగాహన కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనేలాగాఉపాధ్యాయులు వారికి స్ఫూర్తిని కలిగించడం. 3.తల్లిదండ్రుల ప్రమేయం: తల్లిదండ్రులు తమ పిల్లలకు దేశం యొక్క గొప్పతనాన్ని వివరించడం, దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను వారితో చర్చించడం, తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకోవడం మరియు దేశభక్తి సంబంధించిన అన్ని కార్యక్రమంలో పాల్గొనమని తమ పిల్లలను ప్రోత్సహించడమనేవి మనకు అందుబాటులో ఉన్న అవకాశాలు.

**దేశభక్తి– ప్రభావం:**
విద్యార్థులకు దేశం యొక్క గొప్పతనాన్ని గురించి బోధించినప్పుడు, వారు తమ దేశం పట్ల బాధ్యతను పెంపొందించుకుంటారు. ఇది క్రమంగా వారిలో దేశం పట్ల సానుకూలతను పెంపొందించి దేశంపై ప్రేమను, భక్తిని వారి నరనరాల్లో ఇనుమడింప చేస్తుంది. విద్యార్థులు తమ దేశం సాధించిన విజయాలు మరియు ప్రపంచానికి తమ దేశం చేసిన సహాయ సహకారాలను తెలుసుకున్నప్పుడు, వారు తమ దేశం పట్ల ఎంతో గర్వాన్ని ప్రదర్శిస్తారు. అలాగే విద్యార్థులు జాతీయ జెండా గురించి, జాతీయ గీతాలు గురించి, జాతీయ చిహ్నాలు గురించి తెలుసుకున్నప్పుడు దేశం పట్ల వారికి అమితమైన ప్రేమ కలుగుతుంది. భారతదేశంలో ఉన్న వైవిధ్యాల గురించి వారు తెలుసుకున్నప్పుడు భారతదేశం యొక్క ప్రత్యేకతను గుర్తించి, తమ దేశం కోసం పలువురికి గొప్పగా చెప్పుకుంటారు. అలా చెప్పుకోవడం ద్వారా దేశభక్తి వారి నరనరాల్లో జీర్ణించుకుపోతుంది. దేశం ఎదుర్కొన్న సవాళ్లను, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లను, సాధిస్తున్న విజయాలను, అపజేయాలను, సమస్యలను, ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను,చేసిన పోరాటాలను బాల్యం నుంచే చిన్నారులకు బోధించడం వలన వారు బాధ్యతయుతమైన పౌరులుగా ఎదుగుతూ భవిష్యత్తులో దేశ ప్రగతికి తోడ్పడేందుకు అవసరమైన సమస్య పరిష్కార నైపుణ్యాలను, విశ్లేషణాత్మక, తార్కిక ఆలోచనా శక్తిని అభివృద్ధి చేసుకుంటారు. అంతేకాదు,తాము ఈ దేశంలో పుట్టినందుకు గర్వపడటమే కాకుండా దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలనే స్ఫూర్తిని వారు నరనరాల్లో పొందుపరచుకుంటారు.

ఈ వ్యాసం ముగింపు మాటగా...భారతదేశము తన 76వ గణతంత్ర దినోత్సవ పండుగను జరుపుకుంటున్న ఈ సమయంలో, దేశ గొప్పతనం గురించి, భారత రాజ్యాంగం విలువల గురించి బాల్యం నుంచే చిన్నారులకు బోధించడం ద్వారా దేశభక్తిని పెంపొందించాలనే అంశం యొక్క ప్రాముఖ్యతను ప్రభుత్వాలు గుర్తించడం చాలా అవసరం. దేశ చరిత్ర ,సంస్కృతి, వారసత్వం, రాజ్యాంగం, ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలకు సంబంధించిన అంశాలు కలిగి స్ఫూర్తినిచ్చే పుస్తకాలతో ప్రత్యేక గ్రంథాలయాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం. విద్యాసంస్థలు, పలు సామాజిక, సంక్షేమ సంస్థలు , ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతగా బాల్యం నుంచే పిల్లలకు దేశము యొక్క విశిష్టత, భారత రాజ్యాంగం విలువల గురించి మంచి మాటలు చెప్పాలి. ఆ మాటలే ఆ పసిహృదయాల్లో అమృత బిందువులై దేశభక్తిగా మారుతుంది. జై భరత మాత.


**ననుబోలు రాజశేఖర్,**
**8330969808**




## బోధన-సవాళ్లు

బాల్యం నుండి దేశ గొప్పతనాన్ని బోధించడం చాలా అవసరం. అయితే, ఇలా బోధించడంలో అనేక సవాళు కూడా లేకపోలేదు. అవి ఏమిటంటే 1.పాఠ్య ప్రణాళిక పరిమితులు: దేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం, రాజ్యాంగం మరియు విజయాలకు సంబంధించిన పాఠ్యాంశాలను పాఠ్యప్రణాళికలో తగినంతగా పొందుపరచకపోవచ్చు. 2.వనరుల కొరత: దేశ గొప్పతనాన్ని సమర్థవంతంగా బోధించడానికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, విద్యాసామగ్రి మరియు సాంకేతికత వంటి అవసరమైన వనరులు పాఠశాలలకు లేకపోవచ్చు. 3.ఉపాధ్యాయ శిక్షణ: దేశ గొప్పతనాన్ని సమర్థవంతంగా స్ఫూర్తిదాయకంగా బోధించడానికి ఉపాధ్యాయులకు తగినంత శిక్షణ లేకపోవచ్చు. అందుచేత, ప్రభుత్వాలు ఈ సవాళ్లను గుర్తుంచి తగిన చర్యలను తీసుకుని బాల్యంలోనే విద్యార్థులకు దేశం యొక్క గొప్పతనం, భారత రాజ్యాంగం యొక్క విశిష్టత తెలిసేలాగా బోధనను కల్పించాలి.






## దేశభక్తికి గట్టి పునాది అవసరం

దేశభక్తి అంటే జాతీయ జెండాను చేతబూని ఊపడం లేదా గొంతెత్తి జాతీయ గీతాలను ఆలపించడం మాత్రమే కాదు. దేశభక్తి అంటే దేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం మరియు రాజ్యాంగ విలువలను అర్థం చేసుకొని ఆచరించడం మరియు ఇతరులు ఆచరించేలాగా ప్రవర్తించడం. బాల్యం నుండి చిన్నారులకు దేశం యొక్క గొప్పతనాన్ని బోధించడం వలన వారి పసి హృదయాల్లో దేశం పట్ల గర్వం, సొంతం అనే భావన, ప్రేమ, స్ఫూర్తి కలుగుతాయి. ఈ భావనే వారి హృదయాంతరంగాల్లో దేశభక్తిని పెంపొందిస్తుంది. చిన్నతనంలోనే దేశభక్తి పట్ల ఇలాంటి ఒక స్ఫూర్తిదాయకమైన గట్టి పునాదిని నిర్మించడం వల్ల చిన్నారులు బాధ్యతాయుతమైన పౌరులుగా పెరిగి దేశ అభివృద్ధిలో కీలక పాత్రను పోషిస్తారు.





## అర్హులకు పథకాలు అందాలి : సిఎస్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవం నాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేవు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని, ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్ధిదారుల జాబితాను ఈ గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు.

# నేడు నాలుగు పథకాలు ప్రారంభం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మి (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది. ఇక ముఖ్యమైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. రేపే (జనవరి 26) తెలంగాణ సర్కార్ ఆ పథకాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్.. అర్హులైన ప్రతీఒక్కరికీ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఇప్పటికే మంత్రులు స్పష్టం చేశారు.

**కొత్త రేషన్ కార్డులు... :** తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. జనవరి 26న కొత్త రేషన్ కార్డులను అర్హులకు జారీ చేయనుంది సర్కార్. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇందు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది సర్కార్. దీంతో అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు పాత రేషన్ కార్డు మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన అందరికీ ఆహార భద్రతా కార్డులను అందించనుంది సర్కార్.

**రైతు భరోసా... :** ఈనెల 26 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించాలని సర్కార్ నిర్ణయించింది. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పెట్టబడి సాయం కింద ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12 వేలు అందించనుంది. ఇందుకోసం ఈనెల 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు.. సాగుకు అనుకూలం కాని భూముల లిస్టును గ్రామ పంచాయతీల్లో ఉంచారు. ఈనెల 26న అంటే రేవు రైతు భరోసాకు అర్హులైన వారి ఖాతాల్లోకి డబ్బులు జమకానున్నాయి.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా... :** రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ఉండనున్నారు. ఈ పథకం కూడా జనవరి 26 నుంచి మొదలు కానుంది.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం.. :** గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది తెలంగాణ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10.72 లక్షల దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు 7.80 లక్షల దరఖాస్తుల ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలిన దరఖాస్తుల పరిశీలనకు మరో వారం రోజు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం పలు విడతల్లో రూ.5 లక్షలు ఇవ్వనుంది తెలంగాణ సర్కార్

### నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ
## అన్యాయం జరగకూడదు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నేటి నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంతడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ఆదివారం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివ్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు

- నాలుగు పథకాలపై సమాక్ష
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




తెలంగాణ బ్యూరోప్రతినిధిః అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ ప్రక్రియ మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం.. ఈ ప్రక్రియలో ఏ ఒక్కరూ మిగిలిపోరని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇస్తాం. ఉపాధి హామీలో నమోదై, కనీసం ఇరవై రోజులు పని చేసిన వారికి ఆత్మీయ భరోసా ఇస్తాం. అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం నాలుగు పథకాలపై సమీక్ష చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు జనవరి 26న ఇస్తామని ప్రకటించాము. గ్రామ సభలు నిర్వహించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు అందరికి ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యం. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయి. జనవరి 26 పరమ పవిత్రమైన రోజు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు. రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం లాంఛనంగా పథకాలు ప్రారంభిస్తాం. మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని ఈ 4 పథకాలు ఇస్తాం. అని భట్టి విక్రమార్క తెలిపారు. మరోవైపు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తాం. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తాం. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండి. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తాం. ఇకపై బయట ఆహార పదార్థాలు కోనుక్కోవాల్సి ఉండదని నేను అనుకుంటున్నాం. అని మంత్రి తెలిపారు.

# రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ

- ఆరు గ్యారెంటీలలో నాలుగు పథకాలు
- కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు ఆత్మీయ భరోసా అమలుకు శ్రీకారం
- ఇందిరమ్మ ఇళ్ల కోసం 80.54 లక్షల దరఖాస్తులు
- ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరగదు
- సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి
- ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లు, రైతు భరోసా ఇస్తాం
- ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు
- మనిషికి ఆరు కిలోల చొప్పన సన్న బియ్యం ఇస్తాం :మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా, కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26న నాలుగు కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టనుంది. తెలంగాణ రైతాంగం, ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను రేవు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో, హైదరాబాద్లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ముఖ్యమంత్రి శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశమై సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేషన్ కార్డులపై కీలక విషయాన్ని వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామం లో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని, రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా.. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ఆయన ప్రకటించారు. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని ఆయన తెలిపారు.

### ప్రధానమంత్రి ఆవాస్ యోజన
## ఇందిరమ్మ పేరా?

- రేషన్ కార్డులపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని ప్రెస్ మీట్లో పేర్కొన్నారు సంజయ్. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. రేవంత్కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. రేవంత్కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్కు డబ్బులు ముట్టాయ్. దావోస్కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## డిప్యూటీ సర్వేయర్ పోస్టులను భర్తీ చేయాలి

- ఈ పోస్టులను వీఆర్వో వీఆర్ఎలకు ఇస్తే సహించేది లేదు
- తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డిప్యూటీ సర్వేయర్ వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఓయూ ఆర్ట్ కాలేజీ నందు నిరుద్యోగులు పెద్ద యెత్తున ర్యాలీ చేశామని, ఈ కార్యక్రమానికి జాతీయ బి.సి స.సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పాల్గొని మద్దతు తెలిపినట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదావు 1000 డిప్యూటీ సర్వే ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. గతంలో 2017 పోస్టుల నియామక పక్రియ డిప్లొమా/ ఇంజనీరింగ్ / ఐటిఐ / సివిల్ ఇంజనీర్ చేసిన వాళ్లతో మాత్రమే చేపట్టింది. తర్వాత ఇప్పటివరకు నియమక ప్రక్రియ చేపట్టలేదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఆ ఖాళీలుగా ఉన్న 1000 పోస్టులను సివిల్ చేసిన వాళ్లు కాకుండా ఇంటర్/టెన్త్ మ్యాక్స్ చేసిన వాళ్ళకి ఆరు నెలల ట్రైనింగ్ ఇచ్చి సదుపాటి చేయాలని సూచిస్తుంది. ఇలా చేయడం అనేది సర్వీస్ రూల్స్ కి వ్యతిరేకం ఇలా చేయడం వల్ల రాష్ట్రంలో భూ సర్వే ఇంకా పెరిగింది. అసలు సబ్జెక్టు పై అవగాహన లేని వీఆర్వో / విఆరిలు భూ సర్వేలు చేస్తే కొలతలు మారి కుటుంబాల మధ్య గొడవలు పెరిగే అవకాశం రెవెన్యూ వ్యవస్థలోని డిప్యూటీ సర్వేయర్ అనే ఉద్యోగం పూర్తిగా టెక్నికల్ సివిల్ చదివిన వారు ఉండాలి కానీ వ్యతిరేకంగా అర్హత లేని వారికి ఇంటర్ మ్యాక్స్ టెన్త్ చదివిన వారికి సర్దుబాటు చేయడం సమాజం కాదు అలాగే చేస్తున్నప్పుడు ఇంజనీరింగ్ చదువుకునేందుకు ఒక వ్యవస్థ అభివృద్ధి ప్రగతి సాధించాలంటే ఆ వ్యవస్థలోనే అధికారులు దానిపై అవగాహన ఉన్నప్పుడే జరుగుతుంది అవగాహన లోపం అనర్థానికి దారితీస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అధిక లోటు వలన ఈ ఉద్యోగాలను పాల్ వీఆర్ఏ వీఆర్లకు సర్దుబాటు చేస్తుంది అలా చేస్తే వాళ్లు వల్ల రాష్ట్రానికి గుపోటు వస్తుంది అనడంతో ఎలాంటి సందేహం లేదు భవిష్యత్తులో సర్వే తప్పులు జరిగి ప్రజలు ప్రజావాణి కానీ ప్రగతి భవన్లో గాని ఫిర్యాదు చేయకుండా ఉండాలంటే మీరు ఈరోజు 1000 డిప్యూటీ సర్వే పోస్టులను అర్హత గల డిప్లమా బిటెక్ ఐటిఐ సివిల్ ఇంజనీర్ వారితో మాత్రమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోచారంలో హైడ్రా కూల్చివేతలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పోచారంలో హైడ్రా కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. కూల్చివేతల అనంతరం ప్రకటన విడుదల చేశారు. దీప్తి శ్రీనగర్లోని 200 ఎకరాల్లో లే అవుట్ ను నల్ల మల్లారెడ్డి డెవలప్ చేశారు. లే అవుట్ లో 2,200 ప్లాట్లను సింగరేణి ఎంప్లాయీస్ తో పాటు ప్రైవేట్ వ్యక్తులు కొన్నారు. లే అవుట్ ఒప్పందం ప్రకారం నల్ల మల్లారెడ్డి రోడ్లు, డ్రైనేజ్ డెవలప్ చేయాలి. కానీ సెక్యూరిటీ పేరుతో 200 ఎకరాల లే అవుట్ చుట్టూ ఎత్తైన కాంపౌండ్ వాల్ను నిర్మించారు. రోడ్లు, డ్రైనేజీల కోసం డెవలప్మెంట్ ఫండ్ పేరుతో వేలాది ప్లాట్ల యజమానుల నుంచి రూ.10 కోట్లు వసూలు చేశారు. కేవలం రెండు ఎంట్రీ, ఎగ్జిట్లను మాత్రమే ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని మాఫియా డాన్ లాగా నల్లమల్లారెడ్డి నియంత్రిస్తున్నారని హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. లే అవుట్లలో తమ ఓపెన్ ప్లాట్లను ఎవరైనా అమ్మలన్నా నల్ల మల్లా రెడ్డి నియంత్రిస్తారు. ప్లాట్లను విక్రయించే ఎవరైనా ముందుగా ఎన్ఎమ్మార్ని మాత్రమే సంప్రదించాలి. అని ప్రకటనలో రంగనాథ్ పేర్కొన్నారు. మార్కెట్ రేటు చదరవు గజానికి 25, 000 అయితే, ఎన్ఎమ్ఆర్ చదరవు గజానికు 15000 మాత్రమే అందిస్తుంది. అలాగే ఎన్ఎమ్ఆర్ విక్రయ లావాదేవీకి ఎన్ఓసీ ఇవ్వాలి. అలాంటి ప్రతి లావాదేవీకి అతనికి 50,000 ఇవ్వాలి. లే అవుట్ లలోని 25% ప్లాట్లు ఇప్పుడు ఎన్ఎమ్ఆర్, అతని బినామీల యాజమాన్యం చేతిలో ఉన్నాయి. స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నల్ల మల్లారెడ్డి కబ్జాలు చేసినట్లు ధృవీకరించారు. కాంపౌండ్ హాల్ నిర్మాణానికి సంబంధిత అధికారి నుంచి అనుమతి తీసుకోలేదు. గేటెడ్ కమ్యూనిటీకి మాత్రమే కాంపౌండ్ వాల్ ఉండేందుకు అనుమతి ఉంది. ఈ 4 కి.మీ కాంపౌండ్ వాల్ కారణంగా పొరుగు కాలనీలు, గ్రామాలు రోడ్లకు వెళ్లే మార్గం తెగిపోయింది. ప్రభుత్వ భూమిని ఎన్ఎమ్ఆర్ కబ్జా చేసిందనే ఫిర్యాదుపై విచారణ కొనసాగుతుంది. హైడ్రా విచారణ పూర్తయిన తర్వాత సంబంధిత అందరిపై కఠినమైన చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటుంది. హైడ్రా అన్ని చట్టపరమైన నిబంధనలను అనుసరించింది? అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓ ప్రకటనలో వెల్లడించారు

## కాంగ్రెస్ అంటేనే లంచాలకు అడ్డా..



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ రాష్ట్రం లంచాలకు అడ్డాగా మారిందని గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ విమర్శించారు. ఒకప్పుడు కానిస్టేబుల్, ఎస్ఐ, ఇన్స్పెక్టర్లు లంచాలు తీసుకోవాలంటే భయపడేవారని, కానీ ఇప్పుడు అలా లేదన్నారు. ఇటీవల కరీంనగర్ జమ్మికుంట పోలీస్స్టేషన్కు చెందిన ఇన్స్పెక్టర్ రూ.3లక్షలు లంచం తీసుకున్నట్లు ఓ బాధితుని ఆడియో వైరల్ అయిందని, తాజాగా తన సొంత నియోజకవర్గమైన గోషామహల్ పరిధిలోని సాయినాథ్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాబూచౌహాన్ ఓ కేసులోనిందితుని పేరు తొలగించడానికి రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారన్నారు. ఈ సంవత్స రం చాలామంది పోలీస్ అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారన్నారు. ప్రజలకు అండగా ఉండి, మాజానికిరక్షణ కల్పించాల్సి న పోలీసులే ఇలా లంచాలు తీసుకుంటే ప్రజలకు ఎక్కడ న్యాయం దొరుకుతుందని ప్రశ్నించారు. నగర పోలీస్ కమిషనర్ చొరవ తీసుకుని ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలతో నిఘా పెట్టాలని సూచించారు. లంచాలు తీసుకునే పోలీస్ అధికారులను విధులనుంచి తొలగించేలా ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరముందన్నారు.

## మానవత్వాన్ని చాటికున్న మంత్రి కొండా సురేఖ




తెలంగాణ బ్యూరోప్రతినిధిః మంత్రి కొండా సురేఖ తన మానవీయ హృదయాన్ని మరోసారి చాటుకున్నారు. వరంగల్ లో ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొని హన్మకొండ వస్తున్న క్రమంలో జక్కలొద్ది క్రాస్ రోడ్డు (ఉర్సు గుట్ట) వద్ద యాక్సిడెంట్ జరగడంతో వెంటనే తన కాన్వాయ్ ని ఆపి, కాన్వాయ్ లోని పోలీసు వాహనంలో గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను ఎంజిఎం హాస్పిటల్ కు పంపించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎంజిఎం సూపరిండెంట్కు ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు.

# బకాయిలు చెల్లించాలి

- 16 లక్షల 75 వేలమంది విద్యార్థిల ఫీజు బకాయిలు చెల్లించాలి
- జాతీయ జెండాలతో భారీ ర్యాలీ
- మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ కాలేజీ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థుల గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు చెల్లించాలని రిపబ్లిక్ డే సందర్భంగా నేడు బర్కత్ పుర నందు జాతీయ జెండలతో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్, నందగోపాల్, అనంతయ్య, రాజేందర్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు ఈ ర్యాలీకి పెద్ద యెత్తున విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ విద్యార్థుల పీజులు, స్కాలర్ షిప్ లు ఇవ్వకపోవడం పట్ల ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాంట్రాక్టర్ల బిల్లు పాస్ చేస్తున్నాడు కానీ చదువుకునే విద్యార్థుల స్కాలర్షిప్ లు, పీజులు చెల్లించారని ప్రశ్నించాడు. ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పీజు రియంబర్స్ మెంట్ ఐదకం పెట్టిన ఈ 16 సంవత్సరాల సమయంలో సమాజంలో పెద్ద ఎత్తున గుణాత్మకమైన పరిణామాలు జరిగాయి అన్నారు. ఒక క్రమ పద్ధతిలో జ్ఞాన సమాజం ఏర్పాటుతుంది. పల్లె సీమలలో ప్రతి ఇంటిలో ఇద్దరు - ముగ్గురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ లేదా డిగ్రీ/పీజీలు చదివిన వారు ఉన్నారు. ఇటీవల జరిపిన సామాజిక సర్వేలో తెలుస్తుంది. అంతేకాదు విదేశీ విద్యకు..' ఉద్యోగాలకు వెళ్లిన వారిలో అమెరికా/ ఇంగ్లాండ్/కెనడాలో ఒక సర్వేలో తెలుగువారి ఎక్కువ ఉన్నారని దాదావు 40 శాతం వరకు ఉన్నారని తెలిసింది. సమాజంలో ఇతర మార్పు చేస్తున్న ఈ స్కీము ప్రభుత్వం నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శించారు. స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సులలో సీట్లు వచ్చిన చదవలేక పోతున్నారు. అలాగే ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. విదేశీ విద్యకు పోలేక పోతున్నారు. పీజులు కట్టి సోమత లేని వాడు. ఈ స్కీం యున్నదని చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం మొదటి ప్రాధన్యత ఇచ్చి బడ్జెటు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండు దశలలో బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణయ్య సూచించారు. కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిపు సంవత్సరానికి 5500 రూపాయలు చెల్లిస్తే అవి ఎక్కడ సరిపోతాయని కృష్ణయ్య ప్రశ్నించాడు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో సంవత్సరానికి 20వేల రూపాయలు, కర్ణాటక రాష్ట్రంలో 15 వేల రూపాయలు స్కాలర్షిప్పు ఇస్తి కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు పెద్దపీట వేస్తే ఇక్కడ మన రాష్ట్రంలో అనేక వాగ్దానాలు చేసి అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ 5500 ఇస్తి ఎక్కడ సరిపోతాయి. అందుకే డిగ్రీలు చదువుకుంటున్న విద్యార్థులకు 5500 నుండి 20 వేలకు పెంచాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 12 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన స్కాలర్ షిప్ లు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు, నూనెలు, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు రెండు రెట్లు -మూడు రెట్లు పెరిగాయి. ఇలా పెరగడంతో హాస్టల్ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. ధరలు పెరుగడంతో హాస్టల్ మెను పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు తగ్గించారు. మరల హాస్టల్ విద్యార్థుల కష్టాలు ప్రారంభమయ్యాయి. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం, సంబంధిత కమిషనర్లు ఒకనాడు కూడా హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సాదక బాధకాలు తెలుసుకోవడం. లేదు. మనం పోరాడకపోతే మన హాస్టళ్ల పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదన్నారు.

### రైతుల ఆత్మహత్యలకు
## ప్రభుత్వానిదే బాధ్యత



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం వార్తమన్నూరుకు చెందిన రైతు మామిళ్ళ నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరమన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని, రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నడు.అందరికి అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని ఆయన మండిపడ్డారు. నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచి, నమ్మక ద్రోహం చేస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తి చేసినట్లు రంకెలేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారంటూ ఆయన వ్యాఖ్యానించారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని హరీష్ రావు అన్నారు. ఆ రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్ రావు. ఆత్మహత్యలు పరిష్కారం కావు, బతికుండి కొట్లాడుదామని, రైతులు అధైర్య పడొద్దు, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని పిలుపునిస్తున్నా అని హరీష్ రావు అన్నారు.



# ‘గాంధీ తాత చెట్టు’ టీమ్‌తో రామ్‌చరణ్

ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘గాంధీ తాత చెట్టు’. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ విడుదల చేశారు మేకర్స్. కాగా ఈ చిత్రం విడుదలై మంచి ప్రశంసలు దక్కించుకుంటుంది. సినిమా అందరి హృదయాలకు హత్తకుంటుంది. మంచి సామాజిక సందేశంతో కూడిన ఈ చిత్రంలో లీడ్ రోల్ పోషించిన సుకృతి వేణి నటనకు అందరూ ఫిదా అయిపోతున్నారు. 13 ఏళ్ల అమ్మాయిగా గాంధీ పాత్రలో ఆమె సహజ నటనకు విమర్శకులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీమ్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఆయన సతీమణి ఉపాసనలు ఈ చిత్రం టీమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సుకృతికి ఆమె నటనకు వస్తున్న రెస్పాన్స్ పట్ల రామ్‌చరణ్, ఉపాసనలు అభినందనలు తెలియజేశారు.

# శివరాత్రికి ‘రాక్షస’ ట్రైలర్

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం లిరాక్షసలి. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన లివేదలి చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ లిరాక్షసలి తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ ను శనివారం రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్ గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై బజ్ ను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ..”ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. ప్రజ్వల్ దేవరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ట్రైలర్ కు మంచి ఆదరణ దక్కుతోంది. సినిమా కూడా అందరూ ఇష్టపడేలా ఉంటుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. బాగా ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది” అని చెప్పారు.



# కలర్‌ఫుల్‌గా మై సౌత్ దివా క్యాలెండర్ 2025

ప్రముఖ ఫొటోగ్రాఫర్ మనోజ్ కుమార్ కటోకర్ రూపొందించిన ప్రతిష్టాత్మక మై సౌత్ దివా క్యాలెండర్ ద్వారా ఇప్పటికే పలువురు హీరోయిన్స్ పరిచయమై.. అగ్రశ్రేణిలో ఉన్నారు. తాజాగా 2025 క్యాలెండర్ ను 12 మంది స్టార్స్ తో శుక్రవారం గ్రాండ్ గా లాంచ్ చేశారు. హీరోయిన్స్ శ్రియా శరన్, కేథరిన్ థెరిస్సా, కాజల్ అగర్వాల్, మాళవికా శర్మ, తాన్య హొప్, ఐశ్వర్య కృష్ణ, కుషిత కొల్లాపు, వినాలీ భట్నాగర్, రియా సచ్ దేవ్, కనిక మాన్, పలక్ అగర్వాల్ తో ఈ క్యాలెండర్ ను హైదరాబాద్ లో



ఆవిష్కరించారు. క్యాలెండర్ ఫౌండర్ మనోజ్ కుమార్ కటొకర్, భారతి సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డితోపాటు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్, దర్శకులు కరుణ కుమార్, సుజనా రావు ముఖ్య అతిథులుగా హాజరై తమ విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా... మై సౌత్ దివా క్యాలెండర్ ఫౌండర్, ఫోటో గ్రాఫర్ మనోజ్ కుమార్ కటొకర్ మాట్లాడుతూ..”మా క్యాలెండర్ ను తొమ్మిది ఏళ్లుగా సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. 12 మంది హీరోయిన్స్ తో కూడిన ఈ క్యాలెండర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా. మా క్యాలెండర్ ద్వారా ఇప్పటికే కొత్తవారిని మోడల్స్ గా పరిచయం చేశాం. అలాగే కొంతమంది హీరోయిన్స్ గా మంచి గుర్తింపును అందుకున్నారు. ఈ ఏడాది మరో ఐదుగురిని ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. ఈ జర్నీలో నాకు సపోర్ట్ గా నిలిచిన మా పార్ట్నర్స్ భారతి సిమెంట్స్, కియారా జ్యువెలరీ, ఈరా క్లినిక్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు” అని చెప్పారు.

# ఫెరోషియస్ లుక్‌లో నాగచైతన్య

యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వం వహించిన ‘తండేల్’ 2025లో రిలీజ్ కానున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీస్ లో ఒకటి, ఇప్పటివరకు విడుదలైన అన్ని పాటలకు బ్లాక్ బస్టర్ స్పందన లభించింది. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన బుజ్జి తల్లి, శివ శక్తి, హిలెస్సో హిలెస్సో పాటలు మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో, యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉన్నాయి. మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను జనవరి 28న విడుదల చేస్తామని అనౌన్స్ చేశారు. ట్రైలర్ పోస్టర్‌లో, అల్యూమినియం బకెట్‌ని వెపన్‌గా పట్టుకొని నాగ చైతన్య, విలన్స్ చంపడానికి సిద్ధంగా ఉన్న ఫెరోషియస్ అవతారంలో కనిపించారు. బకెట్‌పై రక్తపు గుర్తులను కూడా మనం గమనించవచ్చు, ఇది సినిమాలో ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్ నుంచి ప్రజెంట్ చేస్తోంది. లవ్ ఎలిమెంట్స్ తో పాటు, సినిమాలో మంచి యాక్షన్ కూడా ఉంటుందని కూడా ఇది సూచిస్తుంది. అల్లు అరవింద్ సమర్పకుడిగా, గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాసు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు.



## “సంబరాల ఏటిగట్టు” సెట్‌లో సాయిదుర్గతేజ్

సుప్రీమ్ హీరో సాయి దుర్గతేజ్ రెండు తెలుగు రాష్ట్రాల అభిమానులను తన కొత్త సినిమా “సంబరాల ఏటిగట్టు” సెట్‌లో కలిశారు. ఫ్యాన్స్‌తో సరదాగా కొద్దిసేపు గడిపారు. వారితో ఫొటోస్ తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి అభిమానులు సాయి దుర్గతేజ్‌ను కలిసేందుకు వచ్చారు. వారికి మంచి లంచ్ ఏర్పాటుచేశారు సాయిదుర్గతేజ్. తనకు నమస్కారం పెట్టొ



ద్దని, దేవుడికి, తల్లిదండ్రులకు, గురువులకు మాత్రమే నమస్కారం చేయాలని సాయి దుర్గతేజ్ అభిమానులను కోరారు. అలాగే తిరుగు ప్రయాణంలో జాగ్రత్తగా వెళ్లాలని ఆయన సూచించారు. తమ అభిమాన హీరో చూపించిన లవ్ అండ్ ఎఫెక్షన్‌కు ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలయ్యారు. “సంబరాల ఏటిగట్టు” చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై కె నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రోహిత్ కేపీ రూపొందిస్తున్నారు. “సంబరాల ఏటిగట్టు” కార్నేజ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 25న సంబరాల ఏటిగట్టు సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.

## కానిస్టేబుల్‌గా వరుణ్ సందేశ్

వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం “కానిస్టేబుల్”. వరుణ్ సందేశ్ కి జోడీగా మధులిక వారణాసి పరిచయం కానున్నారు.”కానిస్టేబులన్నా కానిస్టేబులన్నా సమాజమే నీ సేవకు సలాం అంటుందన్న...కానిస్టేబులన్నా కానిస్టేబులన్నా ఎగిరే జెండా నిన్నే చూసి మురిసిపోతుందన్నా” అంటూ సాగే



టైటిల్ సాంగ్ ను హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ చేతుల మీదగా విడుదల చేయడం జరిగింది.. దీనికి శ్రీనివాస్ తేజ సాహిత్యాన్ని అందించగా సుభాష్ ఆనంద్ సంగీతాన్ని సమకూర్చారు. నల్గొండ గద్దర్ నర్సన్న ఆలపించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, నేను ఆవిష్కరించిన ఈ టైటిల్ సాంగ్ చాలా బావుంది. మా కానిస్టేబుల్స్ అంటే నాకు చాలా ఇష్టం. వాళ్ళ మీద ఈ సాంగ్ రావడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ప్రతీ పోలీస్ ఈ సాంగ్ వింటారు” అని అన్నారు. హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, “సి వి ఆనంద్ గారు ఈ పాట విడుదల చేయడం మా సినిమాకు గర్వకారణం. వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది నాకు మంచి కం బ్యాక్ సినిమా అవుతుంది. నటనకు మంచి అవకాశం ఉన్న పాత్రను ఇందులో పోషించాను” అని అన్నారు.

## ‘మిషన్ 007’ ట్రైలర్

మహంకాళి పిక్చర్స్ పతాకంపై భరత్ చౌదరి, ప్రియాంక నాంది హీరో హీరోయిన్లుగా జె. మోహన్‌కాంత్ దర్శకత్వంలో మహంకాళి నాగ మహేష్ నిర్మించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ‘మిషన్ 007’ ట్రైలర్ లాంచ్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు



మోహన్ కాంత్ మాట్లాడుతూ.. మా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. మధ్యప్రదేశ్ టూరిజం బోర్డ్ ఇక్కడ ఒక మీటింగ్ పెట్టారు. చిన్న సినిమాలు అక్కడకు వచ్చి షూటింగ్ చేసుకుంటే సబ్సిడీ కూడా ఇస్తామని చెప్పారు. నేను వెళ్లి లొకేషన్‌లు కూడా చూసుకున్నాను. ఆర్.వి. గారు నన్ను చక్కగా గైడ్ చేశారు. లైన్ ప్రొడ్యూసర్ క్రియేటర్ డ్రీమ్స్ అధినేత సాథ్‌ఖాన్ గారు లేకపోతే మేం ఇంత హ్యాపీగా సినిమా కంప్లీట్ చేసుకునే వాళ్లం కాదు. హీరోయిన్ ప్రియాంకా అక్కడ పెట్టిన స్క్రీన్ టెస్ట్‌కు హాజరయ్యారు. తెలుగులో సింగిల్ టేక్‌లో డైలాగ్‌లు చెప్పి మమ్మల్ని ఆశ్చర్య పరిచారు. ఇక ఇమ్రాన్‌ఖాన్ గారు హిందీలో పెద్ద సినిమాలు చేస్తున్నా.. మా సినిమా అంగీకరించడం గొప్ప విషయం. నటి తనూ హట్కర్ అయితే నేచురాలిటీ కోసం నిజంగా దెబ్బలు తిన్నది.

# ‘మదగజరాజా’ ట్రైలర్

సర్ప్రైజ్‌గా... ఈ సినిమా 50 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి, పండుగ సీజన్‌లో తమిళంలో నంబర్ వన్ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఈ యాక్షన్- కామెడీ సినిమా జనవరి 31న తెలుగులో విడుదల కానుంది. విక్టరీ వెంకటేష్ ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ కామెడీ, యాక్షన్ పర్ఫెక్ట్ బ్లెండ్‌తో ఎంటర్ టైనింగ్ రైడ్‌ను అందించింది. విశాల్, సంతానం మధ్య హిలేరియస్ కెమిస్ట్రీ అదిరిపోయింది. విలన్ సోను సూద్ విశాల్‌తో ఢీకొట్టడం ఒక గ్రిప్పింగ్ షోడౌన్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. విశాల్ తన సిగ్నేచర్ ఎనర్జీతో అదరగొట్టారు. సంతానంతో అతని కెమిస్ట్రీ ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఇద్దరూ గ్లామర్‌ను జోడించడం మరింత ఆకర్షణగా నిలిచింది. కామెడీ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో పేరుపొందిన దర్శకుడు సుందర్ సి, మరో సారి తన మార్క్ ఎంటర్ టైనర్ అందించారు. తెలుగు రాష్ట్రాలలో కూడా మదగజరాజా హిట్ అవుతుందని ట్రైలర్ హామీ ఇస్తోంది. రిచర్డ్ ఎం. నాథన్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. విజయ్ ఆంటోనీ పవర్ ఫుల్ మ్యూజిక్ ఎనర్జీని మరింత ఎలివేట్ చేసింది. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలను పెంచింది.




## నువ్వేకావాలి సాంగ్ లాంచ్

మహబూబ్ దిల్ సే, శ్రీ సత్య కలిసి చేసిన ప్రైవేట్ ఆల్బమ్ యూత్ ఫుల్ సాంగ్ నువ్వే కావాలి లాంచ్ నేడు ఘనంగా జరిగింది. ఈ పాటకి సురేష్ బనిశెట్టి లిరిక్స్ అందించగా, భార్గవ్ రవడ డిఓపి, ఎడిటింగ్ మరియు డైరెక్షన్ అన్ని తానే అయ్యి ఈ సాంగ్ ను చిత్రీకరించారు. ఈ సాంగ్ మనీష్ కుమార్ మ్యూజిక్ అందించి పాట పాడగా, వైషు మాయ ఫిమేల్ వాయిస్ కి ఆయనతో జతకట్టారు. యూరోప్ లోని లోని బార్సిలోన, మెక్సికో మరియు పారిస్ వంటి అద్భుతమైన లొకేషన్స్ లో అందంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోహెల్, నోయల్, రాహుల్ సిప్లిగంజ్, రోల్ రైడా, గౌతమ్ కృష్ణ, ప్రియాంక, సిరి హనుమంత్, గీతు రాయల్ మరియు ఇతర బిగ్ బాస్ సెలబ్రిటీలు మరియు క్రియేటివ్ హెడ్ క్రాఫ్టీ చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ఆర్గనైజ్ చేసింది డైస్ ఆర్ట్ ఫిలిమ్స్. ఈ సందర్భంగా గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ : నాకు మెహబూబ్, శ్రీ సత్య బిగ్ బాస్ ముందు నుంచే తెలుసు. అదేవిధంగా భార్గవ్ తో నాకు ముందు నుంచే పరిచయం ఉంది. ఈ సాంగ్ చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఇప్పటివరకు నేను చూసిన ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్స్ అన్నిట్లో కల్లా ఇది కచ్చితంగా బెస్ట్ గా నిలబడుతుంది. అద్భుతమైన లొకేషన్స్ లో చాలా బాగా ఈ సాంగ్ ని చిత్రీకరించారు. మహబూబ్ టిక్ టాక్ మొదలుపెట్టి యూట్యూబ్ వరకు ఎన్నో వీడియోస్, సాంగ్స్ కష్టపడి చేసి ఈ స్థాయికి వచ్చాడు. ఈ టీం అందరికీ ఆల్ ద బెస్ట్ మరియు కంగ్రాట్స్ తెలియజేస్తున్నాను అన్నారు.



# ఎల్.వై.ఎఫ్ టీజర్ లాంచ్

శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా నటిస్తూ మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్లపై కిషోర్ రాటి, మహేష్ రాటి, ఏ రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో వస్తున్న



చిత్రం ఎల్ వై ఎఫ్. ఎస్పీ చరణ్, ప్రవీణ్, భద్రం, నవాబ్ షా, షకలక శంకర్, రవిబాబు, రియా, సంధ్య తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. కథ తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ చిత్ర టీజర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.... “శ్రీహర్ష, కషిక కపూర్ యువ జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. మంచి కథతో వస్తున్న ఈ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలి అని కోరుకుంటున్నాను. తీసే సినిమాలు ఎక్కువ బడ్జెట్లో కాకుండా మంచి కంటెంట్ తో తక్కువ బడ్జెట్ తో ఉంటే సినిమాలు బాగుంటాయి. ఎక్కువ బడ్జెట్ పెట్టి తర్వాత టికెట్ రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని అడగడం కంటే తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం మంచిది. ఈ ఎల్ వై ఎఫ్ అనే చిత్రం అలా తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ తో వస్తున్న చిత్రం. ఇటువంటి చిత్రాలను ప్రోత్సహించడంలో సినిమాటోగ్రఫీ మినిస్టర్ గా నేను ముందుంటాను. ఓటిటిలో అయినా థియేటర్లో అయినా తక్కువ బడ్జెట్‌తో వచ్చే చిన్న సినిమాలు మంచి విజయాన్ని సాధిస్తున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.